**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 సంచిక:222 సోమవారం మార్చి 09, 2026 ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి పేజీలు:08 వెల.రూ. 2.00


## టీ20 ప్రపంచ కప్ మనదే..

### చరిత్ర సృష్టించిన టీమ్ఇండియా

డిఫెండింగ్ ఛాంపియన్ టీమ్ఇండియా టీ20 ప్రపంచకప్ 2026 టైటిల్‌ను సొంతం చేసుకుంది. ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై 96 పరుగుల తేడాతో భారత్ గెలిచింది. దీంతో మూడోసారి ట్రోఫీని దక్కించుకొని టీమ్ఇండియా చరిత్ర సృష్టించింది. మరే జట్టు కూడా మూడు టైటిళ్లను గెలుచుకోలేదు. ఎంఎస్ ధోనీ, రోహిత్ శర్మ తర్వాత భారత్‌కు కప్ అందించిన సారథిగా సూర్యకుమార్ యాదవ్ నిలిచాడు. పేజి 2లో ▶



## బెంగాల్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు: ప్రధాని మోదీ



2లో

## స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చుతాం:



అమరావతి: మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చిన నేత ఎన్టీఆర్ అని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలు బాగా చదువుకోవాలని ప్రత్యేక విశ్వవిద్యాలయం తెచ్చారని చెప్పారు. రాజధాని అమరావతిలో మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. "ఇప్పుడు అబ్బాయిల కంటే అమ్మాయిలే ఎక్కువ సంపాదిస్తున్నారు. డ్వాక్రా, మెప్మా వల్ల మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదుగుతున్నారు. మహిళా పారిశ్రామికవేత్తలు ఇప్పటికే లక్ష దాటారు. తీసుకున్న రుణాలను సమయానికి బ్యాంకులకు చెల్లిస్తున్నారు. పేజి 2లో ▶

## విద్యార్థినులకు ఈవీ స్కూటీలు ఇవ్వాలనుకుంటున్నాం: రేవంత్‌రెడ్డి




హైదరాబాద్: హైదరాబాద్‌ను కాలుష్య రహిత నగరంగా మార్చుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. రెడ్, ఆరెంజ్ కేటగిరి పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు పంపిస్తామని అన్నారు. ప్రజాభవన్‌లో నిర్వహించిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు.
"మహిళా జర్నలిస్టులతో కలిసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం సంతోషంగా ఉంది. మహిళలకు సరైన గుర్తింపు ఇవ్వాలని ఈ ప్రభుత్వం భావిస్తోంది. పోలీస్ సహా అవకాశం ఉన్న ప్రతి విభాగంలో మహిళ అధికారులకు బాధ్యతలు అప్పగిస్తున్నాం. మహిళల ఆర్థిక శక్తి పెరిగినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" పేజి 2లో ▶

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

# తెలుగు రాష్ట్రాల సీఎంల శుభాకాంక్షలు



**అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు మహిళామణులకు శుభాకాంక్షలు తెలియజేశారు.**

**"మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది." - సీఎం చంద్రబాబు**

**"సమాజాభివృద్ధికి మహిళా సాధికారతే నిజమైన ప్రమాణం." - సీఎం రేవంత్ రెడ్డి**



హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తెలుగింటి ఆడపడుచులకు, తల్లులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు చెప్పారు. ఆడబిడ్డలకు ఆస్తిలో సమాన హక్కు ఇవ్వడం నుంచి ప్రారంభమైన మహిళా సాధికారిత ప్రస్థానం.. నేడు మహిళలను పారిశ్రామిక వేత్తలుగా చేసే విధంగా కొనసాగుతోందని చెప్పారు. మహిళల అభ్యున్నతే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం తల్లికి వందనం, స్త్రీ శక్తి ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, దీపం–2 ఉచిత గ్యాస్ సిలిండర్ల పథకం, ఎన్టీఆర్ భరోసా వితంతు పింఛన్లు వంటి పథకాలను అమలు చేస్తోందని వెల్లడించారు. మెగా డీఎస్సీ ద్వారా 7955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు, 993 మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. కుటుంబానికి ఆధారం, సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్న మహిళల శక్తి, సహనం, ప్రేమ, త్యాగం అపూర్వమైనవని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కొనియాడారు. సమాజాభివృద్ధికి మహిళా సాధికారత ప్రమాణమని.. ఆడబిడ్డల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తోందని గుర్తుచేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం దినోత్సవం సందర్భంగా ఏపీ మంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మనిచ్చిన అమ్మ .. జీవితాంతమూ మనల్ని కంటికి రెప్పలా కాచే మాతృమూర్తులందరికీ శుభాకాంక్షలు చెప్పారు. తాత తెలుగింటి ఆడపడుచులకు అన్న అయ్యి ఆస్తి హక్కు ఇచ్చారని.. తన తండ్రి మహిళా సాధికారతకు స్వయంశక్తి సంఘాలను ఆరంభించారని గుర్తు చేశారు.

**మెగా డీఎస్సీ: 7,955 మంది మహిళలకు టీచర్ ఉద్యోగాలు.**

**పోలీస్ శాఖ: 993 మంది మహిళలకు కానిస్టేబుల్ ఉద్యోగాలు.**

## మహిళా రైతులను ప్రోత్సహిస్తాం: మంత్రి తుమ్మల



హైదరాబాద్: రాష్ట్రంలో మహిళా రైతులను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. హైదరాబాద్ రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా రైతు మేళా–2026ను మంత్రి శ్రీధర్‌బాబుతో కలిసి తుమ్మల ప్రారంభించారు. పేజి 2లో ▶

## ప్రాజెక్టుల భూ సేకరణ కోసం

# రూ.5 వేల కోట్లు:

**తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల భూసేకరణ కోసం జూన్ 2లోపు నిధులు కేటాయిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు.**



2లో..

## జగన్‌ది లిక్కర్

# మాఫియా



2లో..

## 'చదువుల లోగిలి పల్లపాడు' పుస్తకాన్ని ఆవిష్కరించిన నాగేశ్వరరావు



వట్టిచెరుకూరు: అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్‌లకు ఎక్కువ మంది మహిళలు ఎంపిక అవుతున్నారని ఈనాడు సంపాదకులు నాగేశ్వరరావు అన్నారు. గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం పల్లపాడులో నల్లూరి ప్రమీల రచించిన 'చదువుల లోగిలి పల్లపాడు' అనే పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున పుస్తకావిష్కరణ చేయడం సంతోషంగా ఉందన్నారు. పల్లపాడులో అక్షరాస్యత పెరగాలని సూచించారు. కుటుంబాలకు మహిళలే మూల స్తంభాలని, మహిళలతోనే గ్రామాలు, కుటుంబాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు.

## సినీ తార మీనాక్షి చౌదరి చేతులు మీదుగా ఎస్సార్ షాపింగ్ మాల్ ప్రారంభం





**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 8 మార్చి :-**
మదనపల్లిలో ఎస్సార్ షాపింగ్ మాల్ సిటిఎం రోడ్, మోహన్ హాస్పిటల్ పక్కన సినీ తార మీనాక్షి చౌదరి చేతులు మీదుగా యాజమాన్యం ఘనంగా ప్రారంభించారు. సినీ తార రావడంతో ప్రజలు పెద్ద సంఖ్యలో మీనాక్షి సోదరులను చూసేందుకు ఎగబడ్డారు.

## రెడ్డివారి పల్లి లో కరెంట్ షాక్ కొట్టి ఇద్దరు మృతి మరో బాలిక పరిస్థితి ఆందోళనకరం

**ముదివేడు జాతరకు బంధువుల ఇంటికి వచ్చిన ఇద్దరికి కరెంట్ షాక్ కొట్టడంతో మృతి చెందారు.**



**జనసముద్రం న్యూస్, మదనపల్లి, 8 మార్చి 26:-**
అన్నమయ్య జిల్లాలో విషాదకర సంఘటన ఆదివారం జరిగింది. తంబళ్లపల్లె నియోజక వర్గంలోని కురబలకోట మండలం, ముదివేడు జాతరకు బంధువుల ఇంటికి వచ్చిన ఓ వ్యక్తితో పాటు మరో మహిళ మృతి చెందగా, ఓ బాలిక తీవ్రంగా గాయపడింది. మరిన్ని వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.




**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**
మార్చి 09వ తేదీ, సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు.
ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

## అంతర్జాతీయ న్యాయం చచ్చుబడిపోయింది !

**ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో రష్యా వ్యాఖ్య**

**-- భద్రతా మండలి పి-5 భేటీకి పిలుపు**

టెహ్రాన్ : ఇరాన్‌పై అమెరికా -- ఇజ్రాయెల్ యుద్ధోన్మాదంతో దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ న్యాయం చచ్చుబడిపోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు (పి-5) తక్షణమే భేటీ కావాలని పిలుపునిచ్చింది. ప్రపంచ భద్రత, సుస్థిరతలపై చర్చించేందుకు పి-5లోని రష్యా, చైనా, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ భేటీ కావాలని తమ అధ్యక్షులు పుతిన్ కోరుకుంటున్నారని రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పుతిన్ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు భేటీ కావాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్-19 సంక్షోభ కాలానికి ముందు కూడా ఒకసారి ఇదే ప్రతిపాదనను పుతిన్ చేశారని ఆయన గుర్తు చేశారు. అంతర్జాతీయ న్యాయం అనేది దాదాపు నశించిపోయిందని, ఇలాంటప్పుడు అంతర్జాతీయ న్యాయంలోని

# జగన్‌ది లిక్కర్ మాఫియా

మొదటిపేజీ తరువాయి
దేవరపల్లి, గోపాలపురం: డిజిటల్ పేమెంట్ లేకుండా నగదు పద్ధతిలో లిక్కర్ విక్రయించి మాఫియాకు తెరలేపిన ఏకైక సర్కారు జగన్‌మోహన్ రెడ్డిదేనని ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. ఉపాధి హామీ పరిరక్షణ యాత్రలో భాగంగా తూర్పుగోదావరి జిల్లా దేవరపల్లి మండలం దుద్దుకూరులో ఆదివారం ఆమె పర్యటించారు. గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో మాట్లాడుతూ అంత విచ్చలవిడిగా మద్యం, డ్రగ్స్ రాష్ట్రంలో విక్రయించారు కాబట్టే అప్పట్లో మహిళలపై దాడులు పెరిగాయన్నారు. దివంగత నేత వైఎస్ఆర్ మొదలుపెట్టిన జలయజ్ఞాన్ని కూడా జగన్ పూర్తి చేయలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రానికి పదేళ్లు ప్రత్యేక హోదా ఇస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు.

## బెంగాల్ ప్రభుత్వానికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారు: ప్రధాని మోదీ

మొదటిపేజీ తరువాయి
రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పర్యటనలో ప్రొటోకాల్ పాటించకపోవడంపై కేంద్ర ప్రభుత్వం, పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం మధ్య వివాదం కొనసాగుతోంది. ఈ విషయంపై ప్రధాని మోదీ స్పందిస్తూ.. టీఎంసీ (౹వీజ)పై మండిపడ్డారు. రాష్ట్రపతి ముర్ము బెంగాల్‌కు వెళ్తే సత్కరించడానికి బదులు..ఆమె పాల్గొనే కార్యక్రమానికి అక్కడి ప్రభుత్వం అనుమతివ్వలేదన్నారు. ఇటువంటి చర్యలతో మమత ప్రభుత్వం రాష్ట్రపతిని మాత్రమే కాకుండా భారత రాజ్యాంగాన్ని కూడా అవమానించిందని అన్నారు.
ద్రౌపదీ ముర్ము గ్రాతీవంఅవత్ వీబతీఎబ) ఎంతో కష్టపడి దేశంలోని అత్యున్నత స్థానానికి ఎదిగారని మోదీ పేర్కొన్నారు. మురికి రాజకీయాలు చేసే తృణమూల్‌కు బెంగాల్ ప్రజలు త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. త్వరలో జరగనున్న బెంగాల్ ఎన్నికల్లో విజయం సాధించేది భాజపానేనని ధీమా వ్యక్తం చేశారు.
ప్రొటోకాల్ ఉల్లంఘనపై కేంద్రం సీరియస్.. వివరణ ఇవ్వాలని ఆదేశం
మరోవైపు కేంద్ర ప్రభుత్వం కుట్రపూరితంగానే తప్పుడు ఆరోపణలు చేస్తోందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆరోపించారు. ఎన్నికల్లో విజయం కోసం భాజపా దేశంలోని అత్యున్నత పదవిని దుర్వినియోగం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రపతి స్థానాన్ని తాము గౌరవిస్తామన్నారు. ఆ కార్యక్రమంలో ద్రౌపదీ ముర్ము పాల్గొంటారనే విషయంపై ఎటువంటి ముందస్తు సమాచారం లేదన్నారు.

## ‘గివ్ హర్ స్పేస్’ తెలంగాణ జాగృతి నినాదం: కవిత



హైదరాబాద్: మహిళా దినోత్సవం రోజే కాదు.. ప్రతిరోజు మహిళలను గౌరవించాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. ‘గివ్ హర్ స్పేస్’ పేరిట పోస్టర్‌ను ఆవిష్కరించారు. ‘స్టాండ్ విత్ హర్’ కాదు.. ‘గివ్ హర్ స్పేస్’ జాగృతి నినాదం అని వివరించారు. “పెద్ద కులం, చిన్న కులం కాదు.. మహిళలంతా ఒక్కటే కులం. ఏ ఇంట్లో పుట్టినా సరే.. వారిపై వివక్షే ఉంటోంది. భర్త, తండ్రి, అన్న అందరూ తక్కువ చేసేవారే. మహిళలు లేకుండా తెలంగాణ ఉద్యమమే లేదు. సామాజిక తెలంగాణ సాధనలోనూ వారి పాత్రే కీలకం. వయసుతో సంబంధం లేకుండా మహిళలంతా రాజకీయాల్లోకి రావాలి. కాంగ్రెస్ వచ్చాక వారిపై నేరాల శాతం పెరిగింది. మహిళలకు 33 శాతం సీట్ల రిజర్వేషన్ సాధనతో జాగృతి చరిత్ర సృష్టించింది” అని కవిత అన్నారు.

## హెచ్‌సీఏలో డబ్బులు తీసుకొని క్రీడాకారుల ఎంపిక: బండి సంజయ్ ఆరోపణ



తెలంగాణచౌక్ (కరీంనగర్): రాష్ట్రంలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు ప్రోత్సాహం లేకపోవడం బాధాకరమని కేంద్రం మంత్రి బండి సంజయ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) నిదర్శనమన్నారు. కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ ఆధ్వర్యంలో ఈ నెల 1 నుంచి 7 వరకు కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పేరిట క్రీడాపోటీలు నిర్వహించారు.
అందులో గెలుపొందిన ఆటగాళ్లకు ఆదివారం కరీంనగర్‌లోని ఓ హోటల్లో నిర్వహించిన కార్యక్రమంలో బండి సంజయ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. హెచ్‌సీఏకు ఎంపిక కావాలంటే పైరవీలు, డబ్బులు ఇచ్చే సంస్కృతిని కొందరు తీసుకొచ్చారని, క్రీడాకారుల ప్రతిభను దెబ్బతీసే ఇలాంటి దుర్మార్గానికి చరమగీతం పాడాల్సిన అవసరం ఉందన్నారు. వీటిని దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఖేలో ఇండియా మిషన్ ఏర్పాటు చేస్తోందన్నారు.
ఈ మిషన్ క్రీడాకారుల్లో ప్రతిభకు మార్గం చూపడంతోపాటు శిక్షకులు (కోచ్), సహాయక సిబ్బంది వ్యవస్థాపక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

# టీ20 ప్రపంచ కప్ మనదే..

**చరిత్ర సృష్టించిన టీమ్‌ఇండియా**

మొదటిపేజీ తరువాయి
ఆతిథ్య జట్టు స్వదేశంలో ట్రోఫీ గెలవడం ఇదే మొదటిసారి కావడం విశేషం.
ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 255 పరుగులు చేసింది. సంజు శాంసన్ (89), ఇషాన్ కిషన్ (54), అభిషేక్ శర్మ (52) హాఫ్ సెంచరీలు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో న్యూజిలాండ్ 19 ఓవర్లలో 159 పరుగులకే ఆలౌటైంది. టిమ్ సీఫెర్ట్ (52) టాప్ స్కోరర్. మిచెల్ శాంట్నర్ (43) రాణించాడు. మిగతా బ్యాటర్లు చేతులెత్తేశారు. భారత బౌలర్లు సమష్టిగా రాణించి కివీస్‌ను కట్టడి చేశారు. భారత బౌలర్లలో జస్‌ప్రీత్ బుమ్రా 4, అక్షర్ పటేల్ 3.. హార్దిక్ పాండ్య, వరుణ్, అభిషేక్ తలో వికెట్ తీశారు.

## స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చుతాం:

మొదటిపేజీ తరువాయి
తెలుగు మహిళలు ఏ పని తలపెట్టినా.. సాధించే వరకు వదలరు. అప్పులు ఇప్పించే బాధ్యత నాది.. సద్వినియోగం చేసుకునే పని మీది. స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత నాది. మీరు చేసిన ప్రతి వస్తువుకు మంచి ధర వచ్చేలా చూస్తాం. ప్రతి ఇంట్లో స్వయం బ్రాండ్ ఉత్పత్తులే వాడాలి. ఈ ఏడాది మరో 5 లక్షల మందిని పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తాం. డ్వాక్రా, మెప్మాలో 1.1 కోట్ల మంది సభ్యులున్నారు. మీరు తయారు చేసే ఉత్పత్తులు దేశవ్యాప్తంగా విస్తరించాలి. మా ఇంట్లో కూడా ఇద్దరు మహిళలను పారిశ్రామికవేత్తల్ని చేశాం. నా భార్య, కోడలు సమర్థంగా వ్యాపారం నిర్వహిస్తున్నారు. ప్రతి ఇంట్లోనూ మహిళా వ్యాపారవేత్త ఉండాలి. ఆడబిడ్డల రక్షణ విషయంలో మాత్రం రాజీ లేదు. దుర్మార్గులను అరికట్టాల్సిన బాధ్యత కూడా మీదే. మహిళల జోలికి వస్తే అదే వారికి చివరిరోజు అవుతుంది. ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. ఇంట్లో ఎవరికీ వ్యాధులు రాకుండా చూసుకునే బాధ్యత మీదే. సమాజంలో వచ్చిన మార్పుల వల్ల జనాభా తగ్గిపోతోంది. జనాభా తగ్గితే అనేక ప్రమాదాలు వస్తాయి. పెద్ద కుటుంబంతో మనకు రక్షణ, భద్రత, ఆనందం. ప్రభుత్వ పథకాలన్నీ పెద్ద కుటుంబాలకే అందేలా చూస్తాం. ఇప్పుడు 58శాతం మంది ఒక్క బిడ్డకే పరిమితం అవుతున్నారు. రాష్ట్ర ఆదాయం పెరగాలంటే ముందుగా అభివృద్ధి జరగాలి. అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో సుపరిపాలన ఉండాలి. మనకు డబ్బు సమస్య కాదు.. ఆలోచనా విధానమే ముఖ్యం. మీ పరిధిలో ఉన్న విషయాల్లో తప్పు చేయకుండా ముందుకెళ్లాలి. ఇంటా, బయటా చిన్న చిన్న సమస్యలు వచ్చాయని వెనక్కి తగ్గవద్దు. ఇప్పుడు ప్రతి పథకం మహిళల పేరుతోనే ఇస్తున్నాం. ఇల్లు, గ్రామం పరిశుభ్రంగా ఉండాలి. తగాదాలు రాకుండా చూడాలి. ఇప్పుడు ఇళ్లలో ఎవరూ మాట్లాడుకోవడం లేదు. అందుకే సమస్యలు. ఫోన్ ఎక్కువగా చూసినా మానసిక సమస్యలు వస్తాయి. స్మార్ట్ ఫోన్‌ను అందరూ సద్వినియోగం చేసుకోవాలి. ఫోన్ ఎక్కువగా చూడకుండా భర్త, పిల్లలను మీరే కంట్రోల్ చేయాలి.” అని చంద్రబాబు సూచించారు.

## విద్యార్థినులకు ఈవీ స్కూటీలు ఇవ్వాలనుకుంటున్నాం: రేవంత్‌రెడ్డి

మొదటిపేజీ తరువాయి
“హైదరాబాద్‌లోని డీజిల్ బస్సులను 2026 డిసెంబర్‌లోపు జిల్లాలకు తరలిస్తాం. హైదరాబాద్‌లో వంద శాతం ఈవీ బస్సులను తెస్తున్నాం. డిసెంబర్ 9లోపు నగరంలో డీజిల్ బస్సులు ఉండవు. హైదరాబాద్‌లో ఏసీ ఈవీ బస్సులు తెస్తాం. కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు ఈవీ స్కూటీలు ఇవ్వాలనుకుంటున్నాం” అని సీఎం అన్నారు.
గాంధీ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు
“గాంధీ విగ్రహ నిర్మాణానికి రూ.500 కోట్లు అవుతుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఆ విగ్రహానికి రూ.70 కోట్లే ఖర్చు అవుతుంది. గాంధీ విగ్రహం వద్ద విజ్ఞాన మందిరానికి రూ.100 కోట్లు ఖర్చు చేస్తున్నాం. హైదరాబాద్‌లో కాలుష్యం, దోమలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు. మూసీని ప్రక్షాళన చేస్తామంటే అడ్డుపడుతున్నారు. మూసీ ప్రక్షాళన వద్దంటున్నారా.. తొలగింపులు వద్దంటున్నారో స్పష్టత ఇవ్వండి. నష్టపరిహారం ఇచ్చే బఫర్ జోన్‌లోని ఇళ్లను తొలగిస్తాం. నిర్వాసితులకు ప్రత్యామ్నాయం చూపిస్తాం” అని రేవంత్‌రెడ్డి అన్నారు.

## మహిళా రైతులను ప్రోత్సహిస్తాం: మంత్రి తుమ్మల

మొదటిపేజీ తరువాయి
అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు రోజుల పాటు మహిళా రైతు మేళా జరగనుంది. సహజ వ్యవసాయం చేసే మహిళా రైతులకు ప్రాధాన్యం ఇస్తామని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ధాన్యం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా నిలిచిందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. 27 మంది మహిళా రైతులకు పురస్కారాలు ప్రదానం చేశారు.

## ప్రాజెక్టుల భూ సేకరణ కోసం

మొదటిపేజీ తరువాయి
హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల భూసేకరణ కోసం జూన్ 2లోపు నిధులు కేటాయిస్తామని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా భూ సేకరణకు రూ.5 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, భీమా ప్రాజెక్టుల పురోగతిపై జలసౌధలో అధికారులతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్షించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులను గత ప్రభుత్వం పదేళ్లు పట్టించుకోలేదన్నారు. 2014 జూన్ 2న ఎలా ఉన్నాయో 2024 జూన్ 2న కూడా అలాగే ఉన్నాయని చెప్పారు. “పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టుకు నీటి సోర్సును మార్చివేసి రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేశారు. కాళేశ్వరంలో చేసిన పొరపాటే.. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులో చేశారు. ఎంత ఖర్చయినా సరే.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రాజెక్టులు పూర్తి చేస్తాం. వచ్చే రెండేళ్లలో రూ.22వేల కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టులు పూర్తి చేస్తాం” అని ఉత్తమ్ పేర్కొన్నారు.

## వివాహ బంధానికి మచ్చ.. భర్తకు బీమా చేయించి హత్య

ఏదులాపురం: మద్యానికి బానిసైన భర్త పేరిట బీమా చేయించిన ఓ మహిళ, ఏడాదైనా అతడు చనిపోకపోవటంతో బంధువు సాయంతో హత్య చేసింది. వివాహ బంధానికి మచ్చతెచ్చే ఈ ఘటన ఖమ్మం జిల్లాలో వెలుగుచూసింది. ఖమ్మం రూరల్ సీఐ ముష్కరాజు ఆదివారం ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 2న గ్రామీణ మండలం ఎంవీపాలెం సమీపంలోని ఖమ్మం-కురవి ప్రధాన రహదారి పక్కన ఓ గుర్తు తెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. అన్నం ఫౌండేషన్ ఛైర్మన్ అన్నం శ్రీనివాసరావు, సిబ్బంది సహకారంతో శవాన్ని పోలీసులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చనిపోయిన వ్యక్తిని ఖమ్మం నగరం గాంధీనగర్‌కు చెందిన చాగంటి రవి (42)గా నిర్ధరించారు. అతడి మృతిపై అనుమానం వ్యక్తం చేసిన బంధువులు, రవి భార్య చాగంటి ప్రశాంతితోపాటు దేశపోయిన శ్రీనివాస్(ఏ1)పై అనుమానం ఉన్నట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు విచారణలో పోలీసులను విస్తుగొలిపే విషయాలు బయటపడ్డాయి. భార్య ప్రశాంతి(ఏ5)నే ఈ హత్య చేయించినట్టు తేలింది. చాగంటి రవి, ప్రశాంతికి 20 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. రవి ఆటో డ్రైవర్‌గా పని చేస్తుండేవాడు. మద్యానికి బానిసైన అతను తరచూ భార్యతో గొడవపడేవాడు. దీనికి తోడు

# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 8**




మహబూబాబాద్ జిల్లా
కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి ఓలేటి జ్యోతి, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, వార్డ్ కౌన్సిలర్ కాటా భాస్కర్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నప్పటికీ సమాన అవకాశాలు పొందడంలో ఇంకా వివక్షకు గురవుతున్నారని అన్నారు. మహిళ దినోత్సవం రోజే మహిళా హక్కుల గురించి మాట్లాడకుండా అన్ని సందర్భాల్లో మహిళా హక్కుల రక్షణకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మంది మహిళలను సన్మానిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో వివిధ విభాగాల్లో విశేష సేవలందిస్తున్న ఎనిమిది మంది మహిళలను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో దీపిక రెడ్డి-సబ్ ఇన్స్పెక్టర్- మహబూబాబాద్ రూరల్, శ్రీమతి పర్వీన్ బేగం- లెక్చరర్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ మహబూబాబాద్, బానోతు విజయ- నర్సింగ్ ఆఫీసర్ యూపీహెచ్సీ, మహబూబాబాద్, భూక్య శ్వేత- సూపర్వైజర్ ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ టీం మహబూబాబాద్, కవిత- ఫారెస్ట్ ఆఫీసర్, తోకల విమల కండక్టర్ టిజిఆర్టిసి, విమల పారిశుద్ధ్య కార్మికురాలు మహబూబాబాద్, మున్సిపాలిటీ, వడ్డేపల్లి సునీతాదేవి మహిళా కార్యదర్శి కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, సుధాకర్, మద్దెర్ల రాజన్న, గోనే శ్యామ్ రావు, పెద్ది వెంకన్న, రాచకొండ ఉపేందర్, వేముల రవీందర్, డోలి జగదీష్, ప్రముఖ గాయకుడు మల్లేష్, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, బద్రు నాయక్, పగడయ్య, ఎంఎస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి మురళి, వీరేందర్ గౌడ్, సోమ రవి తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు శుభాకాంక్షలు

**●కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలు బాషబోయిన రమ**

**ఎల్కతుర్తి, మార్చి 8(జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని సూరారం గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళా గ్రామశాఖ అధ్యక్షురాలు బాషబోయిన రమ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రాంతంలోని మహిళలందరికీ హృదయపూర్వకశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు ముందుండి కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉద్యోగం, రాజకీయాలు, వ్యాపారం వంటి అనేక రంగాలలో తమ ప్రతిభను చాటుకుంటూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపారు. మహిళల అభివృద్ధి లేకుండా సమాజ అభివృద్ధి సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి ప్రతి రంగంలో విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. మహిళల గౌరవం, భద్రత, అభివృద్ధి కోసం సమాజం మొత్తం కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రతి మహిళ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కోరుకుంటూ మహిళలందరికీ మరొకసారి శుభాకాంక్షలు తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్

**ఎల్కతుర్తి, మార్చి 8 (జనసముద్రం)**



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలందరికీ హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ నాయకులు మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో గొప్పదని అన్నారు. కుటుంబం నుండి దేశ నిర్మాణం వరకు ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను చాటుకుంటూ ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. మహిళల గౌరవం, భద్రత, సమాన హక్కులు సమాజంలో మరింత బలపడాలని ఆకాంక్షించారు. మహిళల సాధికారతతోనే సమాజం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలందరికీ సంతోషకరమైన, స్ఫూర్తిదాయకమైన భవిష్యత్తు కలగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సాతూరి చంద్రమౌళి, గౌరవ అధ్యక్షులు కందుకూరి రాజన్న, ఉపాధ్యక్షులు చిర్ర ఉదయచందర్, రామోజు సతీష్ చారి, ప్రధాన కార్యదర్శి సిద్ధాంతి సదానిరంజన్, కోశాధికారి కందుకూరి మహేశ్వరాచారి, కార్య దర్శులు కొలిపాక శ్రీనివాస్, జూపాక శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి నల్లా రాజిరెడ్డి, కార్యవర్గ సభ్యులు బొంకూరి వంశీ, కర్రె తిరుపతి, నరేష్ బెజ్జంకి, ఎర్రొల్ల రాజబాబు, అడ్డూరి అనిల్, అంబాలా ప్రవీణ్, సభ్యులు ఎర్రొల్ల సతీష్, చిలుములా ప్రమోద్, కంచెర్ల సదానందం, అడ్డూరి శ్రీకాంత్, సుద్దాల జయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త -- పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి.





**●సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావుచే అవగాహన కార్యక్రమం**

**ఎల్కతుర్తి మార్చి 08(జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో ప్రజాపాలనా -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ పుల్లూరి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇంటింటి వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం వల్ల చెత్త నిర్వహణ సులభంగా జరుగుతుందని చెప్పారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం కోసం ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చదిరం సుశీల, వార్డ్ సభ్యులు చదిరం కల్పనా, చదిరం శ్రీలత, చదిరం రాజు పాల్గొన్నారు. అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.


# కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 8**







మహబూబాబాద్ జిల్లా
కాళోజి వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా యువజన క్రీడల అధికారి ఓలేటి జ్యోతి, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చిరంజీవి, వార్డ్ కౌన్సిలర్ కాటా భాస్కర్ గార్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వారు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నప్పటికీ సమాన అవకాశాలు పొందడంలో ఇంకా వివక్షకు గురవుతున్నారని అన్నారు. మహిళ దినోత్సవం రోజే మహిళా హక్కుల గురించి మాట్లాడకుండా అన్ని సందర్భాల్లో మహిళా హక్కుల రక్షణకు కృషి చేయవలసిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ లోని వివిధ రంగాలకు చెందిన ఎనిమిది మంది మహిళలను సన్మానిస్తున్నందుకు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని కాళోజి వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలో వివిధ విభాగాల్లో విశేష సేవలందిస్తున్న ఎనిమిది మంది మహిళలను ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన వారిలో దీపిక రెడ్డి-సబ్ ఇన్స్పెక్టర్- మహబూబాబాద్ రూరల్, శ్రీమతి పర్వీన్ బేగం- లెక్చరర్, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ గర్ల్స్ మహబూబాబాద్, బానోతు విజయ- నర్సింగ్ ఆఫీసర్ యూపీహెచ్సీ, మహబూబాబాద్, భూక్య శ్వేత- సూపర్వైజర్ ఉమెన్ చైల్డ్ ప్రొటెక్షన్ టీం మహబూబాబాద్, కవిత- ఫారెస్ట్ ఆఫీసర్, తోకల విమల కండక్టర్ టిజిఆర్టిసి, విమల పారిశుద్ధ్య కార్మికురాలు మహబూబాబాద్, మున్సిపాలిటీ, వడ్డేపల్లి సునీతాదేవి మహిళా కార్యదర్శి కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ, గౌరవ సలహాదారులు మైస నాగయ్య, ముఖ్య సలహాదారులు మైస శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, సుధాకర్, మద్దెర్ల రాజన్న, గోనే శ్యామ్ రావు, పెద్ది వెంకన్న, రాచకొండ ఉపేందర్, వేముల రవీందర్, డోలి జగదీష్, ప్రముఖ గాయకుడు మల్లేష్, ప్రవీణ్ కుమార్, ప్రభాకర్, వెంకటేశ్వర్లు, కిషన్ నాయక్, బద్రు నాయక్, పగడయ్య, ఎంఎస్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, జి మురళి, వీరేందర్ గౌడ్, సోమ రవి తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ చౌక్‌లో ట్రాఫిక్ అల్లకల్లోలం -- ప్రజలకు, పోలీసులకు తలనొప్పి

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తరుణ్**
**జన సముద్రం న్యూస్ మార్చి 8**



కాగజ్‌నగర్ పట్టణంలోని అంబేద్కర్ చౌక్ వద్ద ప్రతిరోజూ తీవ్రమైన ట్రాఫిక్ సమస్య నెలకొంటోంది. ఫుట్‌పాత్‌లు మరియు రోడ్డు మీద వరకు వాహనాలను అస్తవ్యస్తంగా నిలిపివేయడం వల్ల రాకపోకలు తీవ్రంగా దెబ్బతింటున్నాయి. దీంతో ప్రయాణికులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుకాణాల ముందు వాహనాలను ఎక్కడ పడితే అక్కడ పార్క్ చేయడం, కొంతమంది దుకాణ యజమానులు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పూర్తిగా స్థంభించిపోతుండటంతో ప్రజలు గంటల తరబడి ఇబ్బందులు పడుతున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో పోలీసులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రద్దీ పెరగడంతో ట్రాఫిక్‌ను కట్టడి చేయడం వారికి కూడా తలనొప్పిగా మారింది. ఫుట్‌పాత్‌లను ఆక్రమించిన దుకాణాల యజమానులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అలాగే రోడ్డు మీద వాహనాల పార్కింగ్‌ను కట్టడి చేసి, ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు.

# మహిళలు హక్కుల కోసం పోరాడాలి.

**●సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి**

**-బండారి శేఖర్**

**కరీంనగర్(జనసముద్రం న్యూస్):**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు, టియుసిసి కేంద్రకమిటీ సభ్యులు బండారి శేఖర్ ఆధ్వర్యంలో మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టియుసిసి కేంద్రకమిటీ సభ్యులు బండారి శేఖర్ మాట్లాడుతూ మహిళా దినోత్సవం స్ఫూర్తితో మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేయాలనీ పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగం ద్వారా హక్కులు సంక్రమించినా సమాన పనికి సమాన వేతనం అనేది నేటికీ అందని ద్రాక్షగానే ఉందని అన్నారు. పైగా పని స్థలాల్లో లైంగిక వేధింపులు, అకృత్యాలు, అత్యాచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళా దినోత్సవం రోజు బిజెపి ప్రభుత్వం గ్యాస్ ధరలు పెంచడం సిగ్గుచేటని విమర్శించారు. ప్రభుత్వాలు మహిళల పట్ల ప్రకటనాలకు వాగ్దానలకే పరిమితం అవుతున్నాయని ఏద్దవ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసే కార్మికులకు కనీసం వేతనం 26వేలు ఇవ్వాలని, ఏజెన్సీలను రద్దు చేసి నేరుగా కార్మికులను వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ హాస్పిటల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు పి. అరుణ్, నాయకులు శారదా, పద్మ, అరుణ, సకిన బేగం, రజియా, మమతా, సుకన్య, శ్వేతా, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో మహిళలే కీలకం

**కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్**



**జన సముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.**

సమాజాభివృద్ధిలో మహిళల పాత్రే కీలకమని కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ పేర్కొన్నారు. ఆదివారం ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు సంకటోనిపల్లిలో మహిళా దినోత్సవం నిర్వహించారు. కౌన్సిలర్ ఎనుమల్ల రమేష్ అధ్వర్యంలో కేక్ కట్ చేసి తినిపించారు. శాలువాతో ఘనంగా సత్కరించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు విద్య, ఆరోగ్యం, ఉపాధి రంగాల్లో ఆత్మ విశ్వాసంతో ముందుకుసాగాలన్నారు. మహిళలు పురుషులతో సమానంగా ఆత్మ స్థైర్యంతో అన్ని రంగాల్లో పోటీ పడాలన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కమటం రాధామ్మ వెంకటయ్య, నాయకులు దేవరశెట్టి మహేష్, ప్రతాప్ మరియు గ్రామ సంఘం లీడర్లు స్వాతి, లక్ష్మమ్మ, మనీలా, చంద్రకళ, లత, కవిత, భాగ్యమ్మ, లక్ష్మమ్మ, అనంతమ్మ తదితరులు ఉన్నారు.

# నేటి సమాజంలో స్త్రీని గౌరవించే ధోరణి పెరగాలి....

●దేశం ఆర్థిక వృద్ధి సాధించాలంటే స్త్రీలకు పనిచేసే స్వేచ్ఛ కల్పించాలి....

●కాంగ్రెస్ పార్టీ పినపాక నియోజకవర్గ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి.



జన సముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం

పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు బర్ల నాగమణి మహిళా కాంగ్రెస్ భూక్య సుగుణ బూర్గంపాడు మహిళా మండల అధ్యక్షురాలు వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ముఖ్య అతిథులుగా విచ్చేసిన బూర్గంపాడు మండలంలోని సర్పంచులు..బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు సారపాక సర్పంచ్ శివరాం కిషోర్ నాయక భూక్య పద్మ భూక్య జయశ్రీ మండల నాయకులు ఇంగువ రమేష్ మహమూద్ ఖాన్ దుర్గంపూడి కృష్ణారెడ్డి చారి కైపు శ్రీనివాసరెడ్డి గుద్దేటి ప్రవీణ్ రాజేష్ ధర్మయ్య అనంతరం వారు మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం . మహిళా దినోత్సవం మొదట అమెరికాలో 1900లో ప్రారంభమైంది. ఆ కాలంలో మహిళలకు ఎక్కువగా పని గంటలు ఉంటూ జీతం తక్కువగా ఉండేది. ఆ పరిస్థితిని తట్టుకోలేని మహిళలు వారి హక్కుల కోసం తిరుగుబాటు మొదలుపెట్టారు. వారు తగిన వేతనం, పని గంటలు తగ్గించడం, ఓటు హక్కు వంటి అంశాలపై పోరాటాలు చేశారు. 1910లో సోషలిస్టు పార్టీ ఆఫ్ అమెరికా ఈ ఉద్యమానికి మద్దతుగా నేషనల్ ఉమెన్స్ డేని ప్రారంభించింది. ఇందులో ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ వంటి దేశాలు కూడా పాల్గొన్నాయి. తర్వాత, ఐక్యరాజ్య సమితి 1975లో మార్చి 8 అధికారికంగా గుర్తించింది. 1977 నుంచి మార్చి 8ను అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రతిష్టాత్మకంగా జరుపుతున్నారు. అప్పటి నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ ఆఫీసులు, విద్యాసంస్థలు మహిళల సాధన, సమాన హక్కులు గుర్తుచేసే కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

ప్రాముఖ్యం...అంతర్జాతీయ మహిళా దినోత్సవం.. మహిళల సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ విజయాలను గుర్తించి, గౌరవించే రోజు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం, మహిళా సాధికారతను చాటడం, మహిళల హక్కుల గురించి అవగాహన కల్పించడం ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశమని వారు అన్నారు అనంతరం ఈ కార్యక్రమం పాల్గొన్న వారు జిల్లా కార్యదర్శి బోడ దివ్య. పందాల సరిత. భారతి. రాజేశ్వరి. రాణి. కళ్యాణి. జయమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలో పాల్గొన్న

●మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళి నాయక్,ఎంపీ బలరాం నాయక్, డిసిసి అధ్యక్షురాలు ఉమా మురళి నాయక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మర్చి 8

మహబూబాబాద్ పట్టణ పరిధిలో మహిళలను ఘనంగా సన్మానించి ఎమ్మెల్యే,ఎంపీ, డిసిసి అధ్యక్షురాలులిశ్రీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన మనం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటాం. సమాజంలో మహిళలు సాధించిన విజయాలను, వారి శక్తిని మరియు వారు అందిస్తున్న అద్భుతమైన సహకారాన్ని గౌరవించడానికి ఒక గొప్ప సందర్భం.

ఒక మహిళ తల్లిగా, సోదరిగా, భార్యగా మరియు స్నేహితురాలిగా మన జీవితంలో కీలక పాత్ర పోషిస్తుంది. నేడు మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా.. విద్య, వ్యాపారం, సైన్స్, క్రీడలు మరియు రాజకీయాలు వంటి అన్ని రంగాల్లో రాణిస్తున్నారు. అయినప్పటికీ, నేటికీ అనేక చోట్ల మహిళలు అసమానతలను మరియు సవాళ్లను ఎదుర్కొంటున్నారు. నిజమైన అభివృద్ధి జరగాలంటే మహిళలకు సమాన అవకాశాలు, గౌరవం మరియు రక్షణ కల్పించడం మనందరి బాధ్యత. అంతే కాకుండా మన ప్రజా ప్రభుత్వం లో రేవంత్ సర్కార్ వచ్చాక దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తూ పెద్ద పీట వేస్తున్నారు అంటే అది కేవలం మన ప్రజా ప్రభుత్వం రేవంత్ సర్కార్ అని అంతేకాకుండా మహిళాలాల కోసం ఉచిత బస్సు, మహిళా సంఘాల కోసం సమాఖ్య భవనాలు,పెట్రోల్ బంకులు, ఆర్టీసీ లో మహిళా సంఘాల ద్వారా బస్ లు,ఇందిరమ్మ ఇళ్లు,అనేక సంక్షేమ పథకాలలో మన రాష్ట్రంలో మహిళలకే పెద్ద పీట వేస్తున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు...మహిళా సాధికారత అనేది కేవలం మహిళల సమస్య మాత్రమే కాదు, అది దేశాభివృద్ధికి సంబంధించిన విషయం.చివరగా, మన జీవితాలను తీర్చిదిద్దుతున్న ప్రతి మహిళకు కృతజ్ఞతలు తెలుపుతూనన్ను. ఈ సమాజంలో మహిళలు మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.....

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మున్సిపల్ చైర్మన్ గూగులోత్ జ్యోతి,మహబూబాబాద్ మహిళా కౌన్సిలర్ లు ,పట్టణ అధ్యక్షులు గణపురం అంజయ్య మహిళా నాయకురాలు,మరియు జిల్లా నాయకులు,మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి టాలెంట్

●మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు,జిల్లా స్థాయి లో పరీక్ష

●పది ఫలితాలలో మహబుబాబాద్ జిల్లా ను మంచి ఫలితాలు సాదించాలి

●యు టి ఎఫ్ మహబుబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్

●విద్యార్థులు కష్టపడి చదివి,ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

●గౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంద్యా రాణి



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 8

మహబూబాబాద్ జిల్లా లో విద్యార్థులు కష్టపడి చదివి,మహబుబాబాద్ జిల్లాను పది ఫలితాలలో మంచి స్థానంలో ఉంచాలని యుటిఎఫ్ మహబుబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాకుబ్,గౌతమి విద్యా సంస్థల డైరెక్టర్ తక్కెళ్లపల్లి సంద్యారాణి అన్నారు..ఎస్.ఎఫ్.ఐ మహబుబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ,మండల స్థాయి లో ఎంపికైన విద్యార్థులకు,జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ నిర్వహించారు...ఈ సందర్భంగా జిల్లా స్థాయి ప్రశ్న పత్రాన్ని ఆవిష్కరించారు..అనంతరం వారు మాట్లాడుతూ.. ఎస్ఎఫ్ఐ సంఘం పోరాటాల కాకుండా విద్యార్థుల అభివృద్ధి కోసం ఇలాంటి టాలెంట్ టెస్ట్ నిర్వహించడం మంచి పరిణామం అని వారు అన్నారు.. విద్యార్థులు ఇష్టపడి చదివి ,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. దేశవ్యాప్తంగా ఎన్నో విద్యార్థి సంఘాలు ఉన్న ఎస్ఎఫ్ఐ సంఘం మాత్రమే విద్యార్థుల అభివృద్ధి కోసం ఆలోచించడం గొప్ప విషయం అని తెలిపారు రాబోయే రోజుల్లో ఎస్ఎఫ్ఐ సంఘంలో విద్యార్థులు పెద్ద ఎత్తున చేరి విద్యారంగ సమస్యల మీద పోరాటాలు నిర్వహించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బసు, పట్ల మధు జిల్లా నాయకులు ఎం.డి అమీర్, గుండ్ల రాకేష్,వీరెందర్,మహేష్,వంశీ ,వినయ్, ప్రవన్,తదితరులు పాల్గొన్నారు

# మహిళా దినోత్సవం వేళ మహిళా కానిస్టేబుళ్లకు ఘన సన్మానం --

●కురవి పోలీస్ స్టేషన్‌లో హృదయాన్ని తాకిన కార్యక్రమం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మార్చి 8

మహబూబాబాద్ జిల్లా కురవి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హృదయాన్ని హత్తుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు జి. అనిత, ఈ. సుధారాణి, టీ. శ్రీవాణి, సి హెచ్. పుష్పలతలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధుల్లోనూ అంకితభావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా పోలీసులను అభినందించారు.ఈ సందర్భంగా ఎస్ఐ గంద్రాతి సతీష్ మాట్లాడుతూ, మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ సమాజంలోని ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకుంటున్నారని అన్నారు. మహిళల శ్రమ, ధైర్యం, సేవాస్ఫూర్తి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుళ్లు కొండల్ రావు, శ్రీనివాస్, ఉపేందర్తో పాటు పోలీస్ కానిస్టేబుళ్లు హరిబాబు, వీరాస్వామి, సమ్మయ్య, బద్రు తదితరులు పాల్గొన్నారు. మహిళా సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ వారితో కలిసి ఆనందంగా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమం పోలీస్ స్టేషన్‌లో సానుకూల వాతావరణాన్ని సృష్టించి, మహిళా సిబ్బందికి మరింత ఉత్సాహం నింపినట్లు పాల్గొన్న వారు తెలిపారు.

# మహబూబాబాద్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి లో హెచ్ పి వి వ్యాక్సిన్ కార్యక్రమం ప్రారంభం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 8

మహబూబాబాద్ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో హ్యూమన్ పాపిలోమా వైరస్ ( హెచ్ పి వి ) వ్యాక్సిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ( డి ఎం హెచ్ ఓ ) డా. రవి రాథోడ్, జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. శ్రీనివాసరావు సంయుక్తంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, హెచ్ పి వి వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా మహిళల్లో గర్భాశయ కేన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులను నివారించుకోవచ్చని తెలిపారు. ముఖ్యంగా యువతులు, బాలికలు ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని వివరించారు. ప్రజలు ఈ వ్యాక్సిన్‌పై ఉన్న అపోహలను తొలగించి ఆరోగ్య సిబ్బంది సూచనల మేరకు వ్యాక్సిన్ తీసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో హెచ్ పి వి వ్యాక్సిన్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి మహిళల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీవీవీపీ కోఆర్డినేటర్ డా. చింత రమేష్, ఆర్ఎంఓ డా. జగదీశ్వర్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి ( డి ఎల్ వో ) డా. లక్ష్మీనారాయణ, పెడియాట్రిక్ డాక్టర్ మోహన్ యూపీహెచ్‌సీ వైద్య అధికారి డా. మౌనిక, ఎంపీహెచ్ఈఓ కేఎల్ఎన్ స్వామి, తోట శ్రీనివాస్ గోపు రవి, అరుణ్, ప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి మహబూబాబాద్ జిల్లా పౌర సంబంధాల అధికారి మహబూబాబాద్ ద్వారా జారీ చేయడమైనది

# దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవం...

●పాల్గొన్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు...



జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:

మణుగూరు మండలం సుందరయ్య నగర్‌లో నిర్వహించిన దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు తీసుకున్నారు. గ్రామ ప్రజల ఆహ్వానం మేరకు కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే భక్తులతో కలిసి పూజల్లో పాల్గొని, ప్రాంత ప్రజలకు శాంతి, సౌభాగ్యం కలగాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయ అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పీరినాకి నవీన్ , టౌన్ అధ్యక్షులు శివ సైదులు, కరకగూడెం మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, 14 టైర్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి , గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, సమితి సింగారం ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు, బొగ్గు మూటా అధ్యక్షులు నీరుడు రాంబాబు, సాదిని సీతయ్య , అబ్దుల్లా, బానోత్ లక్ష్మణ్ , రామ్ రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మానకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కి సిపిఎస్ ఉద్యోగుల వినతి పత్రం



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మార్చి 8

మహబూబాబాద్ పట్టణ పరిధిలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ ఎంప్లాయిస్ యూనియన్ మహబూబాబాద్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే మురళి నాయక్ కి వినతి పత్రాన్ని అందజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ( ఓ పి ఎస్ ) అమలు చేయాలని కోరుతూ ఈ వినతి పత్రాన్ని అందజేశారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఈ అంశాన్ని తప్పనిసరిగా గుర్తు చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేను కోరారు.జిల్లా అధ్యక్షుడు నాగముని అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు అవునూరి రవి, ముబీన్ అహ్మద్ స్టేట్ ఐటీ సెల్ కన్వీనర్ మహమ్మద్ రఫీక్, జిల్లా కోశాధికారి కొప్పుల నాగరాజు, బయ్యారం మండల బాధ్యులు దస్తగిరి, మహబూబాబాద్ మండల బాధ్యులు దారావత్ వీరన్న, మేకల కుమార్, భూక్యా రమేష్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

# తడి చెత్త -- పొడి చెత్త వేర్వేరుగా సేకరించాలి

●సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాసు

వెల్దండ,మార్చి,08(జనసముద్రం న్యూస్)

మండలం పరిధిలో చేర్కూర్ గ్రామంలో ప్రజాపాలనా -- ప్రగతి ప్రణాళికలో భాగంగా ఆదివారం తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా సేకరణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బచ్చలకూర శ్రీనివాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు పరిశుభ్రత ప్రాముఖ్యతపై వివరించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని శుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు, ఇంటింటి వద్ద తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా వర్గీకరించి ఇవ్వడం వల్ల చెత్త నిర్వహణ సులభంగా జరుగుతుందని చెప్పారు. గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం కోసం ప్రతి కుటుంబం సహకరించాలని కోరారు,ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కొండలు,సెక్రటరీ హరణి, వార్డు మెంబర్లు పురుగుల లాలయ్య, రమేష్, కుమారస్వామి, అలాగే గ్రామపంచాయతీ సిబ్బంది మరియు గ్రామ ప్రజలు కూడా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అన్ని రంగాల్లోనూ రాణిస్తున్న మహిళలు

**-జిల్లా కలెక్టర్ హైమావతి**

**జన సముద్రం న్యూస్, కోహెడ మార్చ్ 8: (కోహెడ ప్రసాదరావు)**

మహిళలు అన్ని రంగాల్లో ఇస్తున్నారని, ఇది మహిళా లోకానికి ఎంతో గర్వకారణం జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.అంతర్జాతీయ మహిళ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రమైన సిద్దిపేట కోమటి చెరువు పై సిద్దిపేట పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ శ్రీమతి హైమావతి సిద్దిపేట మున్సిపల్ చైర్పర్సన్ శ్రీమతి కడవేరుగు మంజుల రాజనర్సు కలిసి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి




ఇంటి బాధ్యత మహిళ హక్కుని ,దానిని సక్రమంగా నిర్వర్తించాలని సూచించారు.పుట్టింటిలో మహిళ యొక్క మొదటి దైవం తల్లి అని అన్నారు.దేశంలో దిన దినం ఓల్డేజ్ హోమ్ ల సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతూన్నాయాని వాటిని తగ్గించే విధంగా అందరూ సహకరించాలని,మెట్టింటిలో అత్తమామ లను తల్లిదండ్రుల వలే చూసుకువాల్సిన బాధ్యత ప్రతి మహిళపై ఉంటుందన్నారు.మహిళలు ప్రతిరోజు మహిళా దినోత్సవం వలే ఆనందంగా గడపాలని



సుభిక్షంగా ఉండాలనిఉండాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.కార్యక్రమంలో పాల్గొన్నటువంటి అంబిటస్ పాఠశాల విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆశ్రిత్ కుమార్, మహిళా కౌన్సిలర్లు బింగి బాల్ లక్ష్మి,బందారం శ్రీలత, అంబిటస్ పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి, మెప్మా అధికారి సాయి కృష్ణ, పట్టణ ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలం పీకే–1 సెంటర్ ప్రాంతంలో నిర్వహించిన మణుగూరు మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కురం రవి నూతన ఇందిరమ్మ ఇంటి శంకుస్థాపన కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి గృహ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు.పేద ప్రజలకు సొంత ఇల్లు కల సాకారం చేయడానికి



ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సంతోష్ , మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య , నియోజకవర్గ యూత్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి , మణుగూరు మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిరియాల చైతన్య నాయుడు , 14 టైర్ యూనియన్ అధ్యక్షులు దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, పోలమూరి రాజు , రామ్ రెడ్డి , బానోతు లక్ష్మణ్, చింతల కృష్ణ గారు, బొగ్గు ముఠా అధ్యక్షులు నీరుడు రాంబాబు , పాతూరి వెంకన్న , ఇందిరమ్మ కమిటీ సభ్యులు పద్మ శ్యామల , నాగమణి , స్వరూప , మంగా , జీవి , శ్రీను , రేసు ఉప్పయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని ఉక్కు మహిళ ఇందిరాగాంధీ,

- **స్ఫూర్తితో మహిళలు అన్ని రంగాలు రాణించాలి...**
- **ఆనాడు మహిళా ప్రధాని ఇందిరాగాంధీ దేశాన్ని ప్రగతి పథంలో నడిపించారు...**
- **దేశం కోసం ప్రాణాలర్పించిన మాజీ ప్రధాని ఇందిరాగాంధీ త్యాగం మరువలేనిది..**
- **మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు**
- **ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య....**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య పాల్గొని మహిళల చేతుల మీదుగా కేక్ కట్ చేయించి మహిళలకు అంతర్జాతీయ



మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసి ఈ సందర్భంగా మాట్లాడారు.వీరనారి చాకలి ఐలమ్మ, రాణి రుద్రమదేవి వంటి ఎందరో మహిళలుగా పుట్టి మన స్వేచ్ఛ హక్కుల కోసం పోరాడి అమరులయ్యారని, ఆ త్యాగదనుల స్ఫూర్తితో మహిళా మణులు ముందుకు సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా అని ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆకాంక్షించారు.మహిళగా పుట్టి ఆనాటి కాలం నుండి చూసుకుంటే ఇందిరా గాంధీ సోనియా గాంధీ ఇటు పార్టీనీ అటు ప్రభుత్వాన్ని వంటి చేత్తో నడిపించి దేశాన్ని అభివృద్ధి పదంలోకి తీసుకువెళ్లారు. ఈరోజు మన ప్రజా ప్రభుత్వంలో కూడా మహిళలను ప్రోత్సహించాలని ఉద్దేశంతో మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలని ఉద్దేశంతో ప్రతి పథకం మహిళల పేరిట అందజేస్తున్నాం.అన్ని



రంగాలతో పాటు రాజకీయ రంగంలో కూడా రాణించాలని 50% రిజర్వేషన్ కల్పించాం,వారిని ప్రజాప్రతినిధులుగా చేసుకున్నాం.మహిళా సాధికారతే లక్ష్యంగా మన ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది. మహిళలకు ప్రాముఖ్యతనిస్తూ ముందుకు సాగుతుంది అని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతుల మీదుగా మహిళలందరికీ ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపాలిటీ చైర్మన్ దొడ్డ కిరణ్ మిత్ర, ఇల్లందు మున్సిపాలిటీ మహిళా కౌన్సిలర్లు ఇల్లందు మండలం సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓర్పు నేర్పులకు ప్రతీక స్త్రీ

**--సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి**

**జనసముద్రం న్యూస్ ,కోహెడ మార్చి 8: (కోహెడ ప్రసాదరావు)**

ఓర్పు నేర్పులకు ప్రతీక స్త్రీ అని సర్పంచ్ మ్యాకల స్వర్ణలత అన్నారుసిద్దిపేట జిల్లా కోహెడ మండలం తీగలకుంటపల్లి గ్రామ సర్పంచ్ మ్యాకల స్వర్ణలత సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు.యత్ర నార్యస్తు పూజ్యంతే, రమంతే తత్ర దేవతాః అని మన సంస్కృతి చెబుతుందని,ఎక్కడైతే స్త్రీలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువుంటారని సర్పంచ్ మ్యాకల స్వర్ణలత అన్నారు .కుటుంబాన్ని కాపాడే బలం, సమాజంలో వెలుగులు నింపే శక్తి, భవిష్యత్ పల్లవించే ప్రేమ స్త్రీల గొప్పతనం. అమ్మగా, చెల్లిగా, భార్యగా, కూతురుగా ప్రతి సంవత్సరం రూపంలో త్యాగానికి, ఓర్పుకు, ప్రేమకు మారుపేరుగా నిలుస్తారని అన్నారు.ఈ ప్రపంచానికి వెలుగు నిచ్చే ప్రతి మహిళా స్ఫూర్తి దాయకమే! వారిని గౌరవించుకోవడం మన విధి కాపాడుకోవడం మన బాధ్యత మహిళలపై ఉందని అన్నారు.



ఆదరణ, అంకితభావం, అజేయ సంకల్పం గల మహిళా మణులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు.కార్యక్రమం లో ఉపసర్పంచ్ రాగుల మహేష్ మరియు పంచాయతీ కార్యదర్శి గౌతమ్ సిధార్థ , వార్డ్ మెంబర్స్ జాలిగాం మనీషా సంపత్, తడిచేట్టి అపర్ణ రాజు, దయ్యల స్వప్న మహేందర్, పెరుగు సంజీవ రెడ్డి, రేవోజు శంకర్, యటాల మహేందర్, నక్క పరమేశ్వర్ రెడ్డి మరియు మహిళా సంఘశీ అధ్యక్షరాలు కొమ్మిడి శారదా, శనిగరం పద్మ, అంగన్వాడీ టీచర్స్ దానబోయిన సమ్మవ్వ, రాగుల రాధా, ఆశా వర్కర్ వేల్పుల పుష్ప, రాగుల సుజాత బీజేవైఎం కోహెడ మండల ఉపాధ్యక్షులు జాలిగం సంపత్, కొమ్మిడి సంజీవరెడ్డి, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, వట్టిపెల్లి రాజేందర్ రెడ్డి, మెతుకు లక్ష్మారెడ్డి, మెతుకు రమణారెడ్డి, కరెడ్ల నరసింహారెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# దశావతార శ్రీకృష్ణ పరమాత్మ” విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు...

- **సేవా కార్యక్రమాలలో పాల్గొన్న మున్నూరు కాపు సంఘ నాయకులు...**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

మణుగూరు మండలం, సుందరయ్య నగర్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న దశావతార శ్రీకృష్ణ పరమాత్మ విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి సేవా కార్యక్రమాలలో తమ వంతు బాధ్యతగా పనిచేసిన మణుగూరు మండల మున్నూరు కాపు సంఘ కార్యదర్శి గాండ్ల సురేష్, మాదాసు



సాయిబాబా, లక్ష్మీశెట్టి ప్రసాద్, మిరియాల భాస్కర్, కాట్రగడ్డ సురేందర్ పటేల్, ప్రసాద్, సీడ్స్ నాయుడు, పసునూరి రాము, గాండ్ల మల్లయ్య, సుధా వెంకటేశ్వర్లు,సీనియర్ జర్నలిస్ట్ పూజారి చందు, పూజారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా కానిస్టేబుళ్లకు ఘన సన్మానం

**జన సముద్రం న్యూస్.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట**

పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం హృదయాన్ని హత్తుకునే విధంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. దమ్మపేట,అశ్వరావుపేట, పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుళ్లు సిబ్బంది పుష్పలతలను శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వారి సేవలను గుర్తిస్తూ పోలీస్ అధికారులు, సిబ్బంది మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబ బాధ్యతలతో పాటు విధుల్లోనూ అంకితభావంతో పనిచేస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న మహిళా పోలీసులను అభినందించారు.ఈ సందర్భంగా సీఐ పి.నాగరాజు మాట్లాడుతూ, మహిళలు ఇంటి బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ



సమాజంలోని ప్రతి రంగంలోనూ తమ ప్రతిభను చాటుకోవాలి అన్నారు. మహిళల శ్రమ, ధైర్యం, సేవాస్ఫూర్తి సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. మహిళలను గౌరవించడం, ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి కనీస బాధ్యత అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సై.టీ యాయతి రాజు,హెడ్ కానిస్టేబుల్ కృష్ణమూర్తి, పోలీస్ కానిస్టేబుల్స్ సంతోష్, రామారావు, రమేష్. తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారికతోనే సమాజ అబివృద్ధి. ఎస్పీ రోహిత్ రాజు...



- **జిల్లా పోలీసు శాఖలో మహిళా అధికారులు,సిబ్బంది అందిస్తున్న సేవలు అభిందనీయం.**
- **జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళామణులకు శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ శాఖలో పురుషులతోపాటు సమానంగా విధులు నిర్వర్తిస్తూ మహిళా అధికారులు,సిబ్బంది సమర్థవంతంగా తమ వంతు పాత్రను పోషిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.కుటుంబ బాధ్యతలతో పాటు విధి నిర్వహణలో కూడా పోలీస్ శాఖలో పనిచేస్తూ



ప్రజలకు సేవలు అందిస్తున్న మహిళామణులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు.

### జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జిల్లా ఎస్పీ సూచనలతో సబ్ డివిజన్ల వారీగా పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళా అధికారులు సిబ్బందిని అధికారులు ఘనంగా సన్మానించారు.భద్రాచలం సబ్ డివిజన్లో పోలీస్ శాఖలో పనిచేస్తున్న మహిళ పోలీస్ అధికారులు సిబ్బందిని ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఘనంగా సత్కరించారు.కొత్తగూడెంలోని ఐఎంఏ ఫంక్షన్ హాల్లో డిఎస్పి ఆదినారాయణ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లోని మహిళా పోలీస్ అధికారులు,సిబ్బందిని ఘనంగా సత్కరించారు.పాల్వంచ డిఎస్పి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో సబ్ డివిజన్లో విధులు నిర్వర్తించే మహిళా అధికారులను డిఎస్పీ కార్యాలయంలో ఘనంగా సన్మానించారు.

# ముత్తయ్య మృతదేహానికి నివాళులు అర్పించిన బ్రహ్మయ్య.

**జనసముద్రం న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్టాఫ్ రిపోర్టర్:**



అశ్వాపురం: మండల పరిధిలో గల మల్లెలమడుగు గ్రామం సర్వయ గుంపుకి చెందిన కొల్లు ముత్తయ్య గత రాత్రి మృతి చెందాడు .ఆయన పార్దేవ దేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, డిసిసిబి మాజీ డైరెక్టర్ తుళ్లూరు బ్రహ్మయ్య ఆయనతోపాటు మాజీ ఎంపీటీసీ కమటం నరేష్ మాజీ వార్డు నెంబర్ గుడుగొర్ల వెంకటేశ్వర్లు సిపిఎం నాయకులు బొడ్డు రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం,

**●మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ మార్చి 8, 2026:





ఆరోగ్యవంతమైన మహిళల ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం రూపొందుతుందని, ఈ క్రమంలో 14 సంవత్సరాల వయసు నుండి 15వ సంవత్సరంలో ఉన్న బాలికలు హెచ్ పి వి వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కాలేజీ రోడ్డులో గల మాతా శిశు సంరక్షణ కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. అనిత, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్లా రమ్య, జిల్లా జనరల్ ప్రభుత్వ ఆసుపత్రి సంచాలకులు డాక్టర్ వేదవ్యాస్ అధికారులతో కలిసి హెచ్ పి వి వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల పాటు నిర్వహించే ఈ కార్యక్రమంలో 14 సంవత్సరములు నిండిన బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. గ్రామాలలో తల్లిదండ్రులకు పాఠశాలలలో ఉపాధ్యాయుల ద్వారా, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా మహిళా సంఘాలకు అవగాహన కల్పించాలని, గర్భాశయ, ముక్కు ద్వారా క్యాన్సర్లను రాకుండా వ్యాక్సిన్ ఉపయోగపడుతుందని తెలిపారు. వ్యాక్సిన్ తీసుకోవడం వలన ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ముందస్తు చర్యలలో భాగంగా ఈ వ్యాక్సిన్ పిల్లలకు ఇవ్వడం వలన రేపటి తరాలు బాగుంటాయని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వాక్సినేషన్ కార్యక్రమం ప్రారంభించడం జరిగినదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆరోగ్య, ఆశ కార్యకర్తలను భాగస్వామ్యులను చేయడం జరుగుతుందని, జిల్లాలో 8 వేల 150 మంది పిల్లలకు వ్యాక్సిన్ అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగినదని, జిల్లాలోని మంచిర్యాల పట్టణంలో గల మాతా శిశు ఆసుపత్రి, బెల్లంపల్లి, లక్షెట్టిపేట్, చెన్నూర్ లలో గల సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఉచితంగా వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. నస్పూర్ లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం, జిల్లా మైనారిటీ సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థులు 30 మందికి వ్యాక్సినేషన్ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిందని, విద్యార్థుల వివరాలు క్లబ్ చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గూడ ప్రతులను ఆవిష్కరించారు. అనంతరం కార్యక్రమం సంబంధిత గోడ ప్రతులు, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు బాలాజీ, ఆర్ ఎం ఓ లు భీష్మ, శ్రీధర్, డిపిఓ ప్రశాంతి, ఆర్ఎస్ పద్మ, అల్లాడి శ్రీనివాస్, కాకిరాల వెంకటేశ్వర్లు, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, స్థానిక కార్పొరేటర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డ్ అందుకున్న కుక్కమూడి ప్రసాద్

జనసముద్రం న్యూస్, దుర్గి మండలం, మార్చి 8;



పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని ముటుకూరు గ్రామానికి చెందిన దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ డాక్టర్ కుక్కమూడి ప్రసాద్(అలియాస్ (ప్రసాదరావు) కు మదర్ థెరీసా జాతీయ సర్వీస్ అవార్డు వచ్చిందని ఆయన పత్రిక విలేకర్లకు ఒక ప్రకటనలో తెలిపారు.ఆదివారం మార్కాపురం జిల్లా కేంద్రంలోని గోళ్ళ సత్యనారాయణ కళ్యాణ మండపం నందు గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు ఛైర్మన్ గాట్టేముక్కల చెన్నకేశవులు ఆధ్వర్యంలో వివిధ రంగాలలో సేవలు అందించిన మహిళలకు, పురుషులకు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డు రావడం జరిగిందని, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి హైదరాబాద్ హైకోర్టు చీఫ్ సూపరింటెండెంట్ డాక్టర్ పివిపి అంజని కుమారి,గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్ ఫౌండర్ మరియు ఛైర్మన్ గొట్టెముక్కల చెన్నకేశవులు చేతులు మీదుగా ఈ అవార్డు అందుకోవటం జరిగిందని ఆయన తెలియజేశారు. అవార్డు తోపాటు మెమోశీటో, సర్టిఫికెట్ అందజేసి శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. గత 20 సంవత్సరాలుగా సామాజిక కార్యకర్తగా, దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షుడుగా, ప్రస్తుతం పల్నాడు జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ గా ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ అగ్రవర్ణ పేద ప్రజలకు ఉచితంగా నేను అందిస్తున్నా సేవలను గుర్తించి నాకు ఈ అవార్డు అందజేసినందుకు గొట్టిముక్కల చెన్నకేశవులకు, ఇ.అంజని కుమారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ అవార్డ్ రావడం చాలా సంతోషంగా ఉందని, సమాజంలో మరింత ఎక్కువ సేవలు అందించటానికి నాలో ఉత్సాహం కలిగించిందని, బాధ్యతను కూడ పెంచిందని ఆయన అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను గురించి వివరించిమహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి స్వచ్ఛందంగా సేవలందిస్తున్న డాక్టర్ కుక్కమూడి ప్రసాద్ కు ఈ అవార్డ్ రావడం పట్ల దళిత బహుజన ప్రజాసంఘాల నాయకులు పేరపోగు జార్జి, గురజాల అప్పారావు,పరిమళ్ళ రాజారావు, సైకం కృష్ణారెడ్డి,మాచవరపు నాగేశ్వరరావు,సిద్ధెల బాబురావు కొరదల జ్యోతి, రమణ, షేక్ జహీరా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# శ్రీ లక్ష్మీ అమ్మవారికి జూలకంటి ప్రత్యేక పూజలు..!

జన సముద్రం న్యూస్ పల్నాడు జిల్లా ప్రతినిధి మార్చి 08





దుర్గి మండలం, అడిగొప్పల గ్రామంలో కొలువుదీరిని పల్నాటి ప్రజల ఆరాధ్యదైవం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారి వారి 79వ వార్షిక తిరునాళ్ల మహోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పెద్దఎత్తున తరలివస్తున్న భక్తుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను పరిశీలించారు. ఎటువంటి ఇబ్బందులకు తావివ్వకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. అనంతరం అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు అన్నప్రసాదాలను వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి సభ్యులు వేదాశీర్వచనలు అందించి, ఎమ్మెల్యే ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఆదిశేషు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో జరిగిన అవగాహన సదస్సు

జనసముద్రం న్యూస్, మాచర్ల, మార్చి 8;



అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో కస్తూరిబా బాలికా విద్యాలయం ముందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది జి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి ప్రస్తుతం అన్ని అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని, మహిళా అక్షరాస్యత కుటుంబం ఉన్నతికి దోహదపడుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాచర్ల న్యాయవాదుల సంఘం కార్యదర్శి పి.అనిల్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు. కోరారు. మరో న్యాయవాది శ్రీహరి మాట్లాడుతూ.. మహిళలు తమ రక్షణ కోసం ఉన్నటువంటి చట్టాలను సక్రమంగా ఉపయోగించుకొని తమ హక్కులను కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫ్యాన్ న్యాయవాది షేక్ ఖాసిం కస్తూర్బా బాలికా విద్యాలయం ప్రిన్సిపాల్ శ్రీమతి జి.కవిత పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన క్రాంతి కుమార్

జనసముద్రం న్యూస్, పల్నాడు జిల్లా,మాచర్ల, మార్చి 8;





అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు మాచర్ల పట్టణ బిజెపి అధ్యక్షులు ఓర్సు క్రాంతి కుమార్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఒక మహిళకు విద్యనిస్తే.. ఒక తరానికి వెలుగునిచ్చినట్లు, మహిళా విద్యను ప్రోత్సహిద్దాం.. దేశ భవిష్యత్తును ఉజ్వలం చేద్దాం! అని అన్నారు.

# మావుళ్ళమ్మలను దర్శించుకున్న పెందుర్తి అభిరామ్

తూర్పుగోదావరి/ సీతానగరం/మార్చి 8/ జనసముద్రం న్యూస్ :



సీతానగరం గ్రామదేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర సందర్భంగా తెలుగుదేశం పార్టీ యువ నాయకులు పెందుర్తి అభిరామ్ ఆదివారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రహరీ గోడ నిర్మాణానికి లక్షా పదివేల రూపాయల విరాళం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొండ్రపు ముత్యాలు, పెందుర్తి అచ్చయ్య, కొడవాటి వెంకట రామారావు, షేక్ వలీ, కాండ్రు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన కంభంపాటి అనిల్

జనసముద్రం న్యూస్, మాచర్ల, మార్చి 8;



అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఆదివారం మహిళలకు మాచర్ల పట్టణ టీడీపీ సీనియర్ నాయకులు కంభంపాటి అనిల్ కుమార్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ సృష్టి కి మూలం మహిళ. మహిళలే లేకుంటే ఈ ప్రపంచమంతా అంధకారమే. అందుకే మహిళలను గౌరవించడం మన సాంప్రదాయం. మహిళకు విద్యనిస్తే.. ఒక తరానికి వెలుగునిచ్చినట్లు, మహిళా విద్యను ప్రోత్సహిద్దాం.. దేశ భవిష్యత్తును ఉజ్వలం చేద్దాం! అని అన్నారు.

# నిదానంపాటి అమ్మవారి ని దర్శించుకున్న ఎమ్మెల్యే జూలకంటి





జనసముద్రం న్యూస్, దుర్గి, మార్చి 8;

పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం దుర్గి మండలంలోని అడిగొప్పల గ్రామంలోని నిదానంపాడు లో వెలసి ఉన్న శ్రీలక్ష్మీ అమ్మవారి ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆదివారం అమ్మవారి తిరునాళ్ళ సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు దేవాలయ కమిటీ వారు పూర్ణ కుంభం తో స్వాగతం పలికి, శాలువాలతో సత్కరించారు. అనంతరం ఎమ్మెల్యే అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సన్నిధిలో ఏర్పాటు చేసిన మహా అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి ప్రారంభించారు. ఆయన వెంట పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. అమ్మవారి ఆశీస్సులతో పల్నాడు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎల్కతుర్తి గ్రామ పంచాయతీలో ఘనంగా

## మహిళల ప్రతిభ దేశాభివృద్ధికి ఎంతో అవసరము సర్పంచ్ లావణ్య

ఎల్కతుర్తి, మార్చి 08 (జనసముద్రం)



హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ మునిగడప లావణ్య, ఉపసర్పంచ్ గొడిశాల రాజు, కార్యదర్శి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల సాధికారత, సమాజంలో మహిళల పాత్రపై ప్రత్యేకంగా చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ లావణ్య మాట్లాడుతూ మహిళలు ప్రతి రంగంలో ముందుకు సాగుతూ సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. మహిళల శక్తి, ప్రతిభ దేశాభివృద్ధికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. మహిళలు విద్య, ఉపాధి, ఆరోగ్యం వంటి రంగాల్లో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు.ఈకార్య క్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మహిళలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.

# ఓ మహిళ నీకు వందనం

**స్త్రీ లేకపోతే జననం లేదు స్త్రీ లేకపోతే గమనం లేదు స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు స్త్రీ లేకపోతే అసలు సృష్టి లేదు**




జనసముద్రం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి మార్చి 8

ఎల్లారెడ్డిపేట అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు రాజన్నపేట గ్రామంలో మహిళా దినోత్సవ సందర్భంగా ఈరోజు గ్రామ పంచాయతీ మహిళా వార్డు మెబార్స్ కీ అంగన్వాడి టీచర్స్ కు ఆశా వర్కర్స్ మరి సిఏలు మహిళా సంఘ అధ్యక్షులు గ్రామంలో స్కూల్ టీచర్స్ కు ఆయాలకు ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ కల్లూరి బాపురెడ్డి ఉపసర్పంచ్ ఊడుగుల యాదగిరి మాజీ సర్పంచ్ ముక్క శంకర్ గ్రామ కార్యదర్శి రవి వార్డు మెంబర్లు శాలువాలు మరియు గిఫ్ట్ స్వీట్స్ తో ఘనంగా సన్మానించటం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ ప్రజలు పాల్గొన్నారు

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం



# మండల న్యాయ సేవ కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ సదస్సు




**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 08**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో కస్తూరిబాయి బాలిక విద్యాలయం ముందు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సహాయ న్యాయవాది జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందటానికి ప్రస్తుతం అన్ని అవకాశాలు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు మహిళల అభివృద్ధితోనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని మహిళా అక్షరాస్యత కుటుంబం ఉన్నతికి దోహదపడుతుందని చెప్పారు

ఈ కార్యక్రమంలో మాచర్ల న్యాయవాదుల సంఘం కార్యదర్శి పి అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్నటువంటి అవకాశాలను ఉపయోగించుకొని ఉన్నత స్థాయికి చేరాలని ఉన్నత స్థాయికి చేరాలని కోరారు కోరారు

అలాగే మరో న్యాయవాది శ్రీహరి మాట్లాడుతూ మహిళలు తమ రక్షణ కోసం ఉన్నటువంటి తట్టాలను చట్టాలను సక్రమంగా ఉపయోగించుకొని తమ హక్కుల కాపాడుకోవాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఫ్యాన్ న్యాయవాది షేక్ ఖాసిం కస్తూర్బాయ్ బాలిక విద్యాలయం ప్రిన్సిపాల్ జి కవిత పాల్గొన్నారు

# ద్వారకాతిరుమలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.




**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 8 ద్వారకాతిరుమల.**

ద్వారకాతిరుమల శాఖా గ్రంథాలయం లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఎంతో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా గత 20 సంవత్సరాల నుండి గ్రంథాలయానికి విశేష సేవలు అందిస్తున్న లైబ్రరీ హెల్పర్ బట్టుమణిని సన్మానించారు. ఏలూరు జిల్లాకు చెందిన అల్లూరి సుధారాణి 2025 డిఎస్సి లో మూడు టీచర్ ఉద్యోగాలు సాధించిన పి జి టి, టీజీటీ, ఎస్ జి టి గాను ఆవిడను ఘనంగా సన్మానించారు.

ద్వారకాతిరుమల సంస్కృత ఉన్నత పాఠశాలలో హిందీ టీచర్ను జీ. నీలవేణిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రంథాలయ అధికారి ఎన్సిహెచ్ రామకృష్ణ మాట్లాడుతూ... స్త్రీ లేకపోతే జననం లేదు, స్త్రీ లేకపోతే గమనం లేదు, స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు, స్త్రీ లేకపోతే అసలు సృష్టేలేదు, విద్య తో సమాజాన్ని మలిచే మహిళ ఉపాధ్యాయులకు కుటుంబ భారాన్ని అంతా మోసే మహిళా మణులు అందరికీ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఇంట్లోనూ బయట మహిళలు అందిస్తున్న సేవలు గురించి కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పి కుంకుటేశ్వరరావు, ఎన్ నాగేంద్ర ప్రసాద్, విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**, జనసముద్రం న్యూస్,విశాఖపట్నం, జ్ఞానపురం, మార్చి 9, 2026:**

జ్ఞానపురంలో ఉన్న సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా. కె. మాణిక్య కుమారి నాయకత్వంలో "+ఱజవ్ శీ +ఖఱఅ" అనే భావనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారతను మరియు సమాజ అభివృద్ధిని ప్రోత్సహించే ఐదు ముఖ్య అంశాలను వివరించారు:

1. అవకాశాలు ఇవ్వండి ఆవిష్కరణలను పొందండి
2. మద్దతు ఇవ్వండి భవిష్యత్ నాయకులను పొందండి
3. సౌలభ్యం ఇవ్వండి నిలకడ మరియు శ్రేయస్సును పొందండి
4. స్వరం ఇవ్వండి బలమైన బృందాలను పొందండి
5. సమాజానికి తిరిగి ఇవ్వండి బలమైన సమాజాలను నిర్మించండి

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకులకు మహిళలకు అవకాశాలు కల్పించడం, వారికి మద్దతు ఇవ్వడం ద్వారా సమానత్వం మరియు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అవగాహన కల్పించారు.


అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2026కు ఐక్యరాజ్యసమితి మహిళా విభాగం నిర్ణయించిన థీమ్ "అందరు మహిళలు మరియు బాలికల కోసం హక్కులు. న్యాయం. చర్య." ఈ థీమ్ మహిళలకు ఉన్న చట్టపరమైన హక్కులు మరియు వారి దైనందిన



జీవితంలో ఎదురయ్యే వాస్తవ పరిస్థితుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించాల్సిన అవసరాన్ని సూచిస్తుంది. అలాగే మహిళలకు న్యాయం, సమానత్వం కల్పించడానికి బాధ్యతతో కూడిన చర్యలు తీసుకోవాల్సిన అవసరాన్ని ప్రాధాన్యతగా ప్రస్తావిస్తుంది. ఈ సంవత్సరం ప్రచారంలో ఉన్న మరో ముఖ్య హ్యాష్‌ట్యాగ్ చగివ్‌టుగెయిన్, మహిళా సాధికారత ద్వారా సమిష్టి అభివృద్ధిని సాధించాలనే సందేశాన్ని ఇస్తుంది. ఈ సందర్భంగా అధ్యాపకులు మరియు విద్యార్థినులు మనస్ఫూర్తిగా ఇచ్చే సేవా భావాన్ని ప్రతిబింబించే స్టిల్స్ ప్రదర్శించి ఈ ఏడాది మహిళా దినోత్సవం లక్ష్యాన్ని ప్రచారం చేశారు. కళాశాల విద్యార్థి మండలి అందరు ఉపాధ్యాయులకు చిన్న బహుమతులు అందజేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. సిస్టర్ షైజీ మహిళా అధ్యాపకులు మరియు విద్యార్థినులందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో అనేక మంది అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే మద్దిపాటి




**జన సముద్రం న్యూస్ ,మార్చి 8**
**ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల.**

ద్వారకాతిరుమలలో గోపాలపురం నియోజకవర్గం అధ్యక్షులు ఇమ్మడి రత్నాజీ ద్వితీయ కుమారుడు వివాహ రిసెప్షన్ కు శనివారం రాత్రి గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారితో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ లంకా సత్యనారాయణ, ద్వారకతిరుమల సొసైటీ చైర్మన్ పోలిన శ్రీనివాసరావు, మండల ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్, మండల యువ నాయకుడు మొగతడకలఓం ప్రకాష్, సొసైటీ చైర్మన్లు, నియోజకవర్గ కూటమి నాయకులు కార్యకర్తలు, వివిధ అనుబంధ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నల్ల బొగ్గు మాటున... పచ్చదనం బుగ్గిపాలు.

**-చోద్యం చూస్తున్న అటవీశాఖ అధికారులు.**
**-వేటు వాలుతున్న పచ్చని చెట్లు.**
**-బొగ్గులు వ్యాపారులకు కురుస్తున్న కాసుల కనక వర్షం.**
**-ప్రభుత్వం ఆశయాలుకు అక్రమార్కులు తూట్లు.**
**-అక్రమార్కులకు రాచబాట.**
**-కాసుల వేటలో పచ్చదనం మాయం.**
**-అటవీ శాఖ అనుమతులు ఏవి.?.....**
**-పెట్రేగి పోతున్న బొగ్గు మాఫియా.**
**-ఒక లోడు బొగ్గు రూ,లక్ష నుండి ఒకటిన్నర లక్షకు విక్రమయం.**
**-పచ్చని చెట్టు మాటున జంతువులు బలి..**

**కుందుర్పి, మార్చి 8, జనసముద్రం న్యూస్:**

కళ్యాణ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాల్లో పచ్చని కలప యధేచ్ఛగా కాలిపోతుందని అనడంలో అతిశయోక్తి లేదు.

నల్ల బొగ్గు ముసుగులో వ్యాపారానికి అక్రమార్కులు అక్రమ వ్యాపారానికి తెర లేపారు. పచ్చని చెట్లను నిలువున నరికి కాల్చి బుగ్గిపాలు చేస్తున్నారు. కాగా కళ్ళ ఎదుటనే పర్యావరణం కలుషితం అవుతున్న అటవీశాఖ అధికారులు పట్టినట్టుగా చూస్తుంది. దీంతో అక్రమార్కులకు రాచబాట వేయడంతో కాసుల వేటలో పచ్చదనం మాయమైపోతుంది. బొగ్గు కాల్చే స్థావరాలపై బండమీద పల్లి, అపిలేపల్లి,బసాపురం, కుందుర్పి,కదరం పల్లి, ఎనుముల దొడ్డి తదితర చోట్ల పర్యవేక్షించి నిశితంగా పరిశీలించారు.

కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలంలో ఎక్కడ చూసినా బొగ్గు కాల్చి బట్టేలే దర్శనమిస్తున్నాయి. ఈ క్రమంలోనే నియోజకవర్గ రేంజ్ పరిధిలోని కళ్యాణదుర్గం నియోజకవర్గ లోని , బ్రహ్మసముద్రం, కంబదూరు, సెట్టూరు,

మండలంలో ఎటు చూసినా ముగ్గ కాల్చే దృశ్యాలు కెమెరా కంటికి కనిపిస్తున్నాయి. కుందుర్పి బొగ్గు కాల్చే నిర్వాకులు ఎలాంటి అటవీశాఖ అధికారులచే అనుమతులు లేకుండా చెట్లను కాల్చి బొగ్గుగా మార్చి లక్షల రూపాయలు గావిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. వేట వాలుతున్న పచ్చని చెట్లు. ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి చెట్లను పెంచుతుంది. ఈ క్రమంలోనే పచ్చదనాన్ని పెంపొందించి పర్యావరణం జీరో శాతం లక్ష్యంగా పరిరక్షించాలని సదుద్దేశంతో పలు పథకాలను చేపట్టింది. మండలాలు లోని అక్రమార్కులు ప్రభుత్వ ఆశయాలకు తూట్లు పోడుచుతున్నారు. బొగ్గును తయారుచేసి కర్ణాటక ప్రాంతాలకు ,మహారాష్ట్ర పట్టణాలకు తరలించి సొమ్ము భారీగా చేసుకుంటున్నారని ఆరోపణలు బలంగా గ్రామాలలో వున్నాయి. ప్రధానంగా ఇతర తదితర చెట్లను నరికి ఒక చోటుకు తరలించి బొగ్గులుగా మారేవరకు కాల్చేస్తున్నారు.ఒక సంచి బొగ్గులు వెయ్యి రూపాయలుకు విక్రయించి నిర్వాహకులు సోమ్ము చేసుకుంటున్నారు. ఒక లోడు బొగ్గు ను రూ,లక్ష రూపాయల నుంచి ఒకటిన్నర లక్ష వరకు విక్రయిస్తున్నట్లు విశ్వాసనీయ సమాచారం. అటవీశాఖ అనుమతులు ఏవి అని ఆ శాఖ అధికారులు సూటిగా ప్రశ్నించారు.

బొగ్గును తయారుచేసి విక్రయించేందుకు మండలంలోమలయ నూరు గ్రామంలో సర్వే నంబర్లు ఎకరాలు, ఎనుముల దొడ్డి, గ్రామంలో, నాలుగెకరాలు అనుమతులు లేని చోట కూడా చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. గతంలో పర్మిషన్ ఒకరి పేరున వుంటే ,వేరే వారు కట్టెలును కాల్చి బొగ్గును తయారు చేసేవారు. తద్వారా బొగ్గులు వ్యాపారులకు కాసుల కనక వర్షం కురుస్తుందని ప్రజలు బాహాటంగానే గ్రామాల్లో చర్చించుకుంటుడం కోస మెరుపు. ఇతర శాఖల అధికారులు బొగ్గు కాల్చే నిర్వాహకులుచే చరవాణి ద్వారా పోన్ ఫే లు చే అమ్యాలు చేవేసినట్టుబహిరంగంగా విమర్శలు వినిపిస్తున్నాయి. ఇలాగే కొనసాగితే భవిష్యత్తులో పర్యావరణం దెబ్బతింటుందని మేధావులు, పర్యావరణ ప్రేమికులు



పేర్కొంటున్నారు. పచ్చని చెట్లు గుంపులుగా గుంపులుగా ఉండడంతో వన్యప్రాణాలు అయిన నెమలి ,కుందేలు, చిరుత, జింకలు, కప్పలక్కలు, నక్కలు, అక్కడ ప్రాణాలు ఉండేలా నివాసానికి అనువుగా ఉండేది ఆనాడు. నేడు ప్రస్తుతం బొగ్గుల వ్యాపారాలు పచ్చని చెట్లను నరికి వేయగా వన్యప్రాణాలు జీవనం జీవించడానికి అగమ్య గోచరంగా మారిందని ప్రజలు, మేధావులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. మహారాష్ట్ర సెట్లు ఆర్థిక లాబాలనుగడించారు,విరి అసిస్టెంట్ లు సైతం బారీగా ఎదుగుదల చెందినారు నడంలో సందేహం లేదు. చెట్లు పోదలు గుంపుగా వున్నపుడు ,నెమలి, కుందేలు పిల్లలు అధికంగా సంచరించేవి.ఇపుడు ఆ పరిస్థితుల్లో లేవు. ఒకవేళ అనుమతులు అధికారులచే బొగ్గులు మూడు ఎకరాలుకు అనుమతి తీసుకుంటే ఆరు ఎకరాలలో అరున్నర ఎకరాలంకి కాల్చి బొగ్గును తయారు చేస్తున్నారు. ఇప్పటికైనా అటవీశాఖ అధికారులు నిర్లక్ష్యం వీడి, చర్యలు తీసుకొని పర్యావరణాన్ని కాపాడాలని ప్రజలు, మేధావులు కోరుతున్నారు. ఈ విషయం పైన విలేకరులు ఫారెస్ట్ రేంజ్ సెక్షన్ ఆఫీసర్ అటవీ శాఖ అధికారులను నేరుగా కార్యాలయంలో కలసి వివరణ కోరగా..

బొగ్గులు బట్టీలు ప్రాంతాలను పరిశీలించి చర్యలు తీసుకోంటామని చెప్పారు.

కానీ చర్యలు తేరుకోలేదు.ఇకనైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# సమస్య ఏదైనా పరిష్కారం మాత్రం గుడ్ మార్నింగ్ గంకల

**- 48 వ వార్డులో అధికారులతో కలిసి సుడిగాలి పర్యటన చేసిన గంకల కవిత అప్పారావు యాదవ్**
**- ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్,శ్రీనివాస్ నగర్,పల్నాటి కాలనీ,శివలింగ పురం,నీలకంఠ నగర్,రామకృష్ణ నగర్,బాపూజీ నగర్ లో పర్యటించిన గంకల**
**- చీకటి ప్రదేశాలలో నూతన విద్యుత్ స్తంభాలు,వీధి దీపాలు ఏర్పాటు**
**- నిద్రాహారాలు మాని వార్డు అభివృద్ధి కోసం గంకల సుడిగాలి పర్యటన**

**జనసముద్రం న్యూస్, మార్చి9**
**కప్పరాడ, కంచరపాలెం, విశాఖపట్నం,**

జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతంలో శనివారం నాడు జీవీఎంసీ 48వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్,జీవీఎంసీ బీజేపీ ఫ్లోర్ లీడర్ గంకల కవిత అప్పారావు యాదవ్ విస్తృత పర్యటన చేశారు.వార్డులో వేకువ జాము నుంచి గుడ్ మార్నింగ్ గంకల పేరిట పర్యటన చేసి ప్రజలతో కలిసి ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్,శ్రీనివాస్ నగర్,పల్నాటి కాలనీ,శివలింగ పురం,నీలకంఠ నగర్,రామకృష్ణ నగర్,బాపూజీ నగర్ లో పర్యటించి వినతులు స్వీకరించారు.పలు చోట్ల చేతి బోరు పనిచేయకపోవడం గుర్తించి సమస్య పరిష్కారం చూపాలని అధికారులను కోరారు. ప్రజా సమస్యలను తెలుసుకొని,అభివృద్ధి పనులను స్థానికలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డులో ప్రజల నుంచి సమస్యలపై వినతి పత్రాలను తీసుకొని తక్షణమే అధికారులను ఫోన్ లో సంప్రదించి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.ఇందులో భాగంగా వార్డులో గల ఇందిరా నగర్ -1,జై భారత్ నగర్,శ్రీనివాస్ నగర్,పల్నాటి కాలనీ,శివలింగ పురం,నీలకంఠ నగర్,రామకృష్ణ నగర్,బాపూజీ నగర్ లో నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయాలనీ వచ్చిన వినతి మేరకు చీకటి ప్రదేశాలలో నూతన విద్యుత్ స్తంభాలు,నూతన వీధి దీపాలు ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా గంకల కవిత అప్పారావు యాదవ్ మాట్లాడుతూ 48వ వార్డులో ప్రజా సమస్యలపై విస్తృతంగా పర్యటనలు చేస్తూ ఎప్పటికప్పుడు



సమస్యలు పరిష్కరించడం జరుగుతుందని,సమస్య ఏదైనా ఉంటే తక్షణమే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు.వార్డులో చీకటి ప్రదేశం లేకుండా నూతన వీధి దీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.ఉదయం నుంచి వార్డులో పర్యటన చేస్తూ ప్రజా సమస్యలపై పోరుబాట చేపట్టిన గంకల కవితా అప్పారావు యాదవ్ తీరుపట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు ప్రజలకు ఎటువంటి సమస్య ఏర్పడిన తక్షణమే తనను సంప్రదించాలని గంకల సూచించారు.

# బర్రింకలపాడు గ్రామంలోని శ్రీ కోదండ రామాలయం పునఃనిర్మాణానికి శ్రీకారం చుట్టిన పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 08,**

ఏలూరుజిల్లా,జీలుగుమిల్లిమండలం, బర్రింకలపాడు గ్రామంలో ఉన్న పురాతన శ్రీ కోదండ రామాలయం పునఃనిర్మాణ పనులకు ఆదివారం పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు శ్రీకారం చుట్టారు. ఆలయ పునఃనిర్మాణ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు, పునఃనిర్మాణ పనులు ప్రారంభించే ముందు వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య పాత ఆలయంలో ఉన్న స్వామివారి విగ్రహాలను భక్తి శ్రద్ధలతో పక్కనే



ఏర్పాటుచేసిన తాత్కాలిక ఆలయంలో ప్రతిష్టించారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి సంబంధించిన కార్యక్రమాలను ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, గ్రామంలోని ఈ పురాతన ఆలయాన్ని మరింత అభివృద్ధి పరచి భక్తులకు సౌకర్యాలు కల్పించేలా పునఃనిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గ్రామస్తులు అందరూ సహకరించి ఆలయ నిర్మాణం విజయవంతం చేయాలని కోరారు,

ఈ కార్యక్రమంలో చిర్రి కృష్ణయ్య, జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, చిర్రి రాంపండు మరియు గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుడిసె కుమార్ ఆరో వర్ధంతి సందర్భంగా అద్భుత అన్నదానం

**- భార్య. సావిత్రమ్మ**
**- కుమారుడు శంకర్ కోడలు లక్ష్మీ ప్రవల్లిక,**
**- అల్లుడు లింగం సుబ్రహ్మణ్యం కుమార్తె లక్ష్మీదేవి**

**రైల్వే కోడూరు జన సముద్రం, న్యూస్ మార్చి 08**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం పుల్లంపేట మండలం జాగువారిపల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు గుడిసె కుమార్ ఆరో వర్ధంతి సందర్భంగా వారి ధర్మపత్ని శ్రీమతి గుడిసె సావిత్రమ్మ వారి కుమారుడు గుడిసె శంకర్ కోడలు గుడిసె లక్ష్మీ ప్రవల్లిక మరియు అల్లుడు లింగం సుబ్రహ్మణ్యం కుమార్తె లింగం లక్ష్మీదేవి మరియు గుడిసె శంకర్ గుడిసె ప్రవల్లిక దంపతులు

మరియు గుడిసె కుమార్ గారి మనవడు మనవరాలు కృత్తికా శ్రీ, లోకేష్ కుమార్, గీతికా శ్రీ మరియు అల్లుడు లింగం సుబ్రహ్మణ్యం కుమార్తె లింగం లక్ష్మీదేవి సంతానం

అనగా గుడిసె కుమార్ గారి మనవళ్లు మనవరాలు నందకుమార్, మోనిషా, కావ్య, గుడిసె వారి కుటుంబం లింగం వారి కుటుంబం కీర్తిశేషులు గుడిసె కుమార్ గారి ధర్మపత్ని సావిత్రమ్మ గారి తో కలిసి గుడిసె వారి కుటుంబ సభ్యులు లింగం వారి కుటుంబ సభ్యులు ఓబులవారిపల్లి మండలంలోని పెద్ద ఓ రం పాడు గ్రామపంచాయతీ పాపిరెడ్డి పల్లె సమీపంలోని అప్పారావు సర్కిల్ కాశీనగరం జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు 08.03.2026 మూడు పూటలా అద్భుతమైన ప్రత్యేకమైన స్పెషల్ భోజనాలతో అన్నసంతర్పణను ఏర్పాటు చేసి ఎంతోమంది ఆకలి తీర్చిన గుడిసె వారి కుటుంబ సభ్యులకు లింగం వారి కుటుంబ సభ్యులకు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరు పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు కీర్తిశేషులు గుడిసె కుమార్ వారికి వారి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక వర్ధంతి నివాళులు తెలిపారు.



## .పోలవరం ఆపరేషన్ వజ్రప్రహార్ కర్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ 25 మోటార్ సైకిళ్లు స్వాధీనం యువతకు మాదక ద్రవ్యాలపై అవగాహన





**జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 08,**

రాష్ట్రవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ పోలీస్ డిపార్ట్మెంట్ చేపట్టిన ప్రతిష్టాత్మక "ఆపరేషన్ వజ్రప్రహార్"లో భాగంగా పోలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో కర్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ఈ చర్యలు చేపట్టారు. పోలవరం గ్రామం కొత్తపేట ప్రాంతంలో సబ్ డివిజనల్ పోలీస్ ఆఫీసర్ ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల సురేష్ పర్యవేక్షణలో ఎస్ఐ ఎస్.ఎస్. పవన్ కుమార్ సిబ్బందితో కలిసి ఆపరేషన్ చేపట్టారు, పోలీసులు ప్రాంతాన్ని చుట్టుముట్టి ప్రతి ఇంటిని పరిశీలించారు. ఇంట్లో నివసిస్తున్న వ్యక్తులు, మోటార్ సైకిళ్లు మరియు అనుమానాస్పద వస్తువులపై తనిఖీలు చేశారు. బయట ప్రాంతాల నుంచి వచ్చి అద్దెకు ఉంటున్న యువత మరియు ఇతర వ్యక్తులను ప్రశ్నించారు. ఈ తనిఖీల్లో భాగంగా 25 మోటార్ సైకిళ్లను అదుపులోకి తీసుకుని వెరిఫికేషన్ చేస్తున్నారు, ఈ సందర్భంగా ప్రజలకు మాదక ద్రవ్యాల ప్రమాదాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్ బారిన పడకుండా సామాజిక బాధ్యత వహించాలని పోలీసులతో కలిసి ప్రజలు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో రైటర్ జెట్టి. బీమా శేఖర్, కుంజం. శ్రీనివాస్, కోటేశ్వరరావు, బుల్లి రాజు, సుజాత, నాగలక్ష్మి, మహిళా పోలీసులు సహా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న పంగులూరి అంజయ్య



**జనసముద్రం న్యూస్, కారంపూడి, మార్చి 8:**

పల్నాడు జిల్లా కారంపూడి గ్రామంలో టీడీపీ నాయకులు చొప్పవరపు రత్తయ్య కుమారుడు వంశీ నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారి గృహంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్య పాల్గొని, శుభాకాంక్షలు తెలియజేశారు.





## సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో పాల్గొన్న కేశవరెడ్డి

**జనసముద్రం న్యూస్, మాచర్ల రూరల్, మార్చి 8:**

పల్నాడు జిల్లా మాచర్ల రూరల్ అలుగురాజుపల్లి గ్రామంలో గల న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆదివారం సిల్వర్ జూబ్లీ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా కొండపైకి వాహనాలు నిలిపివేత.



ఐ ఎస్ జగన్నాధపురం
శ్రీ లక్ష్మీనరసింహస్వామి

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా మార్చి 8 ద్వారకా తిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దత్తత దేవాలయమైన ఐ.ఎస్ జగన్నాధపురం లో సుందరగిరిపై కొలువైన స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి వెళ్ళే భక్తులు గమనిక కొండపైకి వెళ్లే మార్గాన్ని బీటీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్న కారణంగా వాహనములు కొండపైకి నిలిపివేశారు . భక్తులు గమనించి మెట్లు మార్గంలో కాలినడకన కొండపైకి వెళ్లవలసిందిగా ద్వారకాతిరుమల దేవస్థానం ఈవో యర్రం శెట్టి భద్రాజి తెలిపారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 8/జనసముద్రం న్యూస్ :**

నేడు ఉదయం 10:30 గంటలకు సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుర్రాల జ్యోత్స్న అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నారు.

ఈ సందర్భంగా మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధానంగా చర్చించనున్నట్లు ఎంపీడీవో ఎం. భారతి తెలిపారు.

సమావేశానికి హాజరయ్యే అధికారులు తప్పనిసరిగా తమ శాఖల పూర్తి నివేదికలతో రావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, సొసైటీ ఛైర్మన్లు పాల్గొనవలసిందిగా కోరారు.

## ఘనంగా ప్రారంభమైన సీతానగరం మావుళ్ళమ్మ జాతర





**తూర్పుగోదావరి/ సీతానగరం/ మార్చి 8/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం గ్రామ దేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి జాతర మహోత్సవం ఆదివారం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పందిరిలో కొలువుదీర్చారు. అమ్మవారిని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అలాగే మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మట్ట వెంకటేశ్వరరావు, కొండ్రపు ముత్యాలు, పెందుర్తి దేవదాసు, వలవల రాజా, పెద్దపాటి రమేష్ బాబు(డాక్టర్ బాబు), పెందుర్తి అచ్చియ్య, మద్దాల యేసు పాదం, గెద్దాడ త్రిమూర్తులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఎంఎల్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**తూర్పుగోదావరి/సీతానగరం/మార్చి 8/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండలం సిపిఐ ఎంఎల్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో భాగస్వాములైనప్పుడే దేశం అభివృద్ధి పథంలో సాగుతుంది. పూర్వంతో పోలిస్తే స్త్రీలకు అనేక అవకాశాలు లభిస్తున్న, పురుషులతో సమానంగా హక్కులు పొందడంలో ఇంకా వెనుకంజలోనే ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా నేటికీ కొన్ని సమాజాల్లో వివక్షకు గురవుతూ, చట్టపరమైన రక్షణ పొందలేక సామాజిక కట్టుబాట్లు – నిబంధనల నడుమ జీవిస్తున్నారు. వీటన్నింటినీ ఎదుర్కొని విద్య, సైన్స్, రాజకీయాలు, వ్యాపారం, క్రీడలు, సామాజిక సేవ లాంటి వివిధ రంగాల్లో మహిళలు సాధించిన విజయాలు, వారి సహకారాలకు గుర్తుగా ఏటా మార్చి 8 న మహిళా దినోత్సవం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను గుర్తించి వారిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మరియు మండల మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మావుళ్ళమ్మకు వెండి కవచం సమర్పించిన కంబాల శ్రీనివాస్







**తూర్పుగోదావరి/సీతానగరం/ మార్చి 8/జనసముద్రం న్యూస్ :**

సీతానగరం గ్రామదేవత శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారికి రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాస్ ఆదివారం వెండి కవచాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బొబ్బిలంక గ్రామం నుండి సీతానగరం వరకు కవచాన్ని భారీ ర్యాలీగా తీసుకువచ్చి, ఆలయంలో ప్రత్యేక పూజల నిర్వహించిఅనంతరం అమ్మవారికి అలంకరించారు. కంబాల శ్రీనివాస్ గతంలో అందించిన 10 లక్షల విరాళంతో ఈ కవచాన్ని అద్భుతంగా తీర్చిదిద్దిన శిల్పి పోతురాజు సత్తిబాబును ఈ సందర్భంగా సత్కరించారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ తన వంతు సహకారం అందిస్తానని కంబాల శ్రీనివాస్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కొండ్రపు ముత్యాలు, వలవల రాజా, పెందుర్తి అచ్చయ్య, పెందుర్తిదేవదాస్, మట్టా వెంకటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిగూడెంలో నాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**రెడ్డిగూడెం మార్చి 8: జన సముద్రం న్యూస్ ప్రతినిధి:( జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా రెడ్డిగూడెం మండలం రెడ్డిగూడెంలో మహిళల కోసం ప్రత్యేక కంటి వైద్య శిబిరం మహిళలను ఘనంగా సత్కరించిన నాగేశ్వర రెడ్డి.

రెడ్డిగూడెం మండలంలో I అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల గౌరవార్థం ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళల ఆరోగ్యం మరియు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఎమ్మెన్నార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రముఖ వైద్య సేవా సంస్థ శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమాన్ని ఎమ్మెన్నార్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముప్పిడి నాగేశ్వర రెడ్డి, వేణుగోపాల రెడ్డి, జమలయ్య, వెంకటేశ్వరరావు, చిట్టేటి కృష్ణ, గార్లు ప్రారంభించారు. మహిళలు కుటుంబానికి, సమాజానికి అండగా నిలుస్తున్నారని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ అవసరమని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అనేక మంది మహిళలు కంటి



సమస్యలను నిర్లక్ష్యం చేస్తుంటారని, అలాంటి వారికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు.

ఈ కంటి వైద్య శిబిరంలో వైద్యులు మహిళలకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అలాగే శస్త్రచికిత్స అవసరమైన రోగులను ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు రంగాల్లో సేవలు అందిస్తున్న మహిళలను నాగేశ్వర రెడ్డి ఘనంగా సత్కరించారు.

మహిళలు సమాజ అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి కృషి వల్లే కుటుంబ వ్యవస్థ బలపడుతుందని ఆయన అన్నారు. మహిళలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

మహిళాదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, మహిళలు భారీగా హాజరయ్యారు. ఆరోగ్య సేవలతో పాటు మహిళల గౌరవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిలబెట్టే విధంగా ఈ కార్యక్రమం సాగిందని స్థానికులు అభిప్రాయపడ్డారు. మహిళల ఆరోగ్యం, గౌరవం మరియు సంక్షేమం కోసం ఇటువంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని ఎమ్మెన్నార్ ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. మహిళా దినోత్సవం రోజున మహిళల కోసం నిర్వహించిన ఈ సేవా కార్యక్రమం రెడ్డిగూడెం ప్రాంతంలో విశేష స్పందన పొందింది.

## మైలవరం నియోజకవర్గం విజయవాడతూర్పు నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలకులుగా సర్నాల తిరుపతిరావు.







**మైలవరం మార్చి 8: జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

ఎన్టీఆర్ జిల్లా మైలవరం మండలం మైలవరంలో వైయస్ఆర్ సిపి పార్టీరాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు సెంట్రల్ నియోజకవర్గల పరిశీలకులుగా ఉన్న సర్నాల తిరుపతిరావు కి మాజీ ముఖ్యమంత్రి, ప్రియతమనేత శ్రీ వైయస్ జగన్మోహనరెడ్డి ఆశీస్సులతో విజయవాడ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలకులుగా నియమించిన పార్టీ అధిష్టానం.మైలవరం నియోజకవర్గం, విజయవాడ తూర్పు ,సెంట్రల్ నియోజకవర్గ ప్రజలు సర్నాల తిరుపతిరావు విజయవాడ తూర్పు నియోజకవర్గం అసెంబ్లీ పరిశీలికొన్నిగా నియమించినందున పార్టీ కార్యకర్తలు ప్రముఖులు హర్ష వ్యక్తం చేస్తున్నారు.

ఈ కార్యక్రమంలో మల్లాది మహేష్ , బాబు అండ్ టీం కార్యకర్తలు పాల్గొన్నారు

## అతివలె సమాజ మార్గ నిర్దేశకులు డాక్టర్ చందన, లక్ష్మీ ప్రసాద్

**రాయచోటి జనసముద్రం న్యూస్ మర్చి 8**

రాయచోటి డైట్ కళాశాల నందు ఏ పి యూఎస్ అన్నమయ్య జిల్లా ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ దిలీప్ చందన, డా, లక్ష్మీప్రసాద్, వక్త మల్లేశ్వరి గారు హాజరు కావడం జరిగినది. ఈ సంవత్సరశీ ఏ పి యూ ఎస్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నరసింహులు గారు మాట్లాడుతూ మహిళల త్యాగాలకు గుర్తింపుగా జాతీయ మహిళా దినోత్సవాన్నిజరుపుకుంటున్నాం అని తెలియజేశారు డాక్టర్ దిలీప్ చందన లక్ష్మీప్రసాద్ మాట్లాడుతూ సమస్యలు ఎన్ని వచ్చినా ఎన్ని ఆటంకాలు వచ్చినా ఎదురెదొడ్డి నిలబడే గొప్ప వ్యక్తి ఒక మహిళని వారికి అభినందనలుతెలియజేస్తున్నాం అని తెలియజేశారు.






రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మధుమతి& నాగేశ్వరరావు మాట్లాడుతూ సృష్టికి ప్రతి సృష్టిని ఇచ్చి సమాజానికి మార్గదర్శనం చేసే మహిళ నీకు వందనం అని తెలియజేశారు.

జిల్లా కార్యవర్గ సభ్యులైన నాగేంద్రబాబు నాగరాజు నాయక్ మాట్లాడుతూ ఆడపిల్ల అంటేనే: ఆనందం చెలిలా తల్లిలా స్నేహితురాలిగా, భార్య గా తోడు ఉంటుంది చదువులో ఉద్యోగంలో ఇంకా బయట ప్రతి చోట ఒక దీరు రాలి ప్రజ్ఞ వంతురాలిగా అనిపిస్తుంది . ఓ మహిళ మీకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఏ పి యూ ఎస్ అన్న మయ్య జిల్లా శాఖ ఆధ్వర్యంలో రాయచోటి కలిసిన మండలాల నుండి దాదాపునూరు 100మంది ఉపాధ్యాయనీలకు అత్యంత ఘనంగా సత్కరించడం జరిగినది .

ఈ కార్యక్రమానికి వివిధ మండలాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మల్లికార్జున నాగేంద్రప్రసాద్, జిల్లా కార్యదర్శి బాలాజీ,నారాయణనాయక్అశోకరాజు, వెంకటయ్య, నాగేంద్రబాబు, రామ మోహన్, శ్రీనివాసులు, ధనుంజయ తదితరులు హాజరయ్యారు

## షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక పథకం లో భాగంగా వ్యవసాయ యూనిట్స్ పంపిణీ . జూలకంటి బ్రహ్మానంద రెడ్డి

**జనసముద్రం న్యూస్ ,పల్నాడు జిల్లా ప్రతినిధి ,మార్చి 08**

మాచర్ల పట్టణం లో వి వి ఎన్ గార్డెన్స్ నందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మరియు ఐ సి ఏ ఆర్ – భారతీయ వరి పరిశోధన సంస్థ వారి సంయుక్త ఆధ్వర్యంలో షెడ్యూల్ తెగల ఉప ప్రణాళిక పథకం క్రింద వ్యవసాయ యూనిట్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాచర్ల నియోజక వర్గ పరిధిలోని ఐదు మండలాల ఎస్ టి రైతులకు 400 బ్యాటరీ స్ప్రేయర్స్ మరియు 400 టార్పాలిన్ పట్టాలను మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి గారి చేతుల మీదుగా అందచేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో పల్నాడు జిల్లా వ్యవసాయ అధికారి యం.జగ్గారావు






, మాచర్ల సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు . వి. జగదీశ్వర రెడ్డి , భారతీయ వరి పరిశోధన సంస్థ శాస్త్రవేత్తలు డా. ఎం బి బి ప్రసాద్ బాబు, డా. ఎం.ఎస్. అనంత, డా. వై. శ్రీధర్, మాచర్ల నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల వ్యవసాయ అధికారులు డి.పాప కుమారి, టి.బాలాజీ గంగాధర్, వై.అమీర్ రెడ్డి, కె. లక్ష్మా రెడ్డి, పి.నరసింహా రావు , మాచర్ల నియోజక వర్గ పరిధిలోని నాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.